0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 241 విశాఖపట్నం, 09 జూలై 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వేదన భరితం అర్చక జీవితం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఉత్తరాంధ్ర జిల్లాలలోని చిన్నచిన్న దేవాలయాలలో అర్చకుల జీవితం వేదన భరితంగా ఉందని, ఒకపూట తిండే మరొకపూట పస్తులుంటున్నారని, ఇలాంటి వేదనభరితమైన వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు సమాజంలో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం సింహాచలంలోని ఎస్.ఎస్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల అర్చక పురోహితుల సదస్సు విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ సాక్షాత్తూ భగవంతుడిని తప్ప అన్యులను వేడుకోలేని అర్చకులు శాపగ్రస్తుల మాదిరిగా ఆదాయం లేక, స్థానిక ప్రజల మరియు

(మిగతా 2లో)

దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం భారాసా : మోదీ

వరంగల్: దేశాభివృద్ధిలో తెలుగువారి ప్రతిభ కీలకంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశానికి ఇది స్వర్ణ యుగమని చెప్పారు. వరంగల్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్పసభ వేదికగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపనలు చేశారు. హనుమకొండలో రూ.6,109 కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. రూ.521 కోట్లతో రైలు వ్యాగన్ల కార్మాగార నిర్మాణానికి, రూ.2,147 కోట్లతో జగిత్యాల-కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పనులకు, రూ.3,441 కోట్లతో మంచిర్యాల-వరంగల్ జాతీయరహదారి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం తెలుగులో ప్రసంగం ప్రారంభించిన ప్రధాని తెలంగాణ ప్రజలందరికీ అభినందనలు తెలిపారు.

" తెలంగాణ ఏర్పడి 9 ఏళ్లు పూర్తయింది. దేశాభివృద్ధిలో తెలంగాణది కీలక పాత్ర. అభివృద్ధిలోనూ తెలంగాణది ప్రధాన భూమిక. రూ.6వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించుకుంటున్నాం. దేశాభివృద్ధి కోసం శరవేగంగా పనులు పూర్తి చేస్తున్నాం. అనేక కారిడార్లను పూర్తి చేసుకుంటున్నాం. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇండస్ట్రియల్-ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నాం. తెలంగాణలో ముఖ్య చారిత్రక, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలున్నాయి. కరీంనగర్ గ్రానైట్ పరిశ్రమకు కేంద్ర సహకారం అందిస్తుంది. రైల్వే ఉత్పత్తుల విషయంలో రికార్డులు సృష్టిస్తున్నాం. తెలంగాణలో రైల్వే రహదారుల కనెక్టివిటీ పెంచుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.

అభివృద్ధి పనులకు (మిగతా 2లో)

ఆధార్‌తో పాన్ లింక్ చేయకుంటే ఇకపై కష్టాలు

కార్డు లింక్ చేసుకోవడానికి అవకాశం కల్పించింది. అయితే ఇప్పటి వరకు కూడా కొందరు పాన్ కార్డు ఆధార్ తో లింక్ చేయలేదు. దీంతో వారి పాన్ కార్డులు పనిచేయవని ఆదాయపు పన్ను శాఖ స్పష్టం చేసింది. మీరు ఆధార్ తో పాన్ కార్డు లింక్ చేయకుంటే.. బ్యాంకులో రూ.50 వేల కంటే ఎక్కువ డిపాజిట్ చేయలేరు. అదే సమయంలో రూ.50 వేల కంటే ఎక్కువ విత్ డ్రా చేయలేరు.

ఆధార్ కార్డుతో పాన్ కార్డు లింక్ చేయలేదా. .అయితే మీ పాన్ కార్డు పనిచేయదు. ఆదాయపు పన్ను శాఖ జూన్ 30 వరకు రూ.1000 జరిమానాతో ఆధార్ తో పాన్ కార్డు ఆధార్‌తో

(మిగతా 2లో)

పేదలకు ఉన్నత విద్యను చేరువ చేసిన వ్యక్తి వైఎస్ఆర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): పేదలకు ఉన్నత విద్యను చేరువ చేసిన వ్యక్తిగా వైఎస్ రాజశేఖర రెడ్డి నిలుస్తారని టీటీటీ వైర్మన్ వైవి సుబ్బా రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఏయూలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాన్వయివిగ్రహాన్ని శనివారం ఉదయం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పేదవాడికి ప్రభుత్వం అండగా నిలవాలని మహనేత వైఎస్ఆర్ చెప్పారని, దానికి నేడు ఆయన తనయుడు ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి మరింత ముందుకు తీసుకువెళుతూ సంక్షేమాన్ని ప్రతీ ఇంటికీ అందిస్తున్నారన్నారు. దేశంలో ఎవ్వరూ అందించని విధంగా ఉచిత వైద్యం అందించే విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ఘనత స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికే దక్కిందన్నారు. ఆయన చేసిన సంక్షేమం, ప్రజలకు అందించిన సేవలు కారణంగా ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలచిపోయారన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ప్రగతికి వైఎస్ఆర్ బాటలు వేసారన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యను, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా మరింత కృషిచేస్తున్నారన్నారు.

ఏయూ ఏసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆకస్మిక మరణం తరువాత

(మిగతా 2లో)

ఇనాందారులకు తీరలో పాసు పుస్తకాలు

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): గత 60 ఏళ్లగా సాగులో ఉన్న ఇనాందారులకి పట్టా పాసు పుస్తకాలు మంజూరు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే

(మిగతా 2లో)

ఏసీ చైర్‌కార్ టికెట్లపై 25% డిస్కౌంట్

దిల్లీ: ఏసీ చైర్ కార్, ఎగ్జిక్యూటివ్ క్లాస్ టికెట్ ధరలపై రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా తరగతులు కలిగిన అన్ని రైళ్లలో టికెట్ ధరపై 25 శాతం వరకు డిస్కౌంట్ ఇచ్చేందుకు నిర్ణయించింది. వందేభారత్ సహా అనుభూతి, విస్టాడోమ్ కోచ్‌లు కలిగిన రైళ్లకూ ఇది వర్తిస్తుంది. ఆక్యుపెన్సీ ఆధారంగా టికెట్ ధరలపై ఈ డిస్కౌంట్ ఇవ్వనున్నారు. ఆక్యుపెన్సీ పెంచే లక్ష్యంతో రైల్వే బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరలను నిర్ణయించే అధికారం ఆయా రైల్వే జోన్లలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్‌కు కట్టబెట్టింది.

దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ల విరివిగా అందుబాటులోకి వస్తున్నాయి. కొన్ని రూట్లలో ఆదరణ బాగానే ఉన్నప్పటికీ.. మరికొన్ని రూట్లలో మాత్రం టికెట్ ధరలు అధికంగా ఉన్న కారణంగా ఆక్యుపెన్సీ తక్కువగా ఉంటోంది. దీనికి తోడు ఎండలు తగ్గి వర్షాలు కూడా పడుతుండడంతో ఏసీ బోగీల్లో.. ముఖ్యంగా చైర్‌కార్లలో ప్రయాణానికి ఆశించిన మేర ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉండకపోవచ్చు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు కొత్త

(మిగతా 2లో)

నర్సీపట్నంలో 24 కేజీల గంజాయి పట్టివేత

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అక్రమంగా తరలిస్తున్న 24 కేజీల గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం ఏఎస్పీ అదిరాజ్‌సింగ్‌రాజా తెలిపారు. శనివారం నర్సీపట్నం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గొలుగొండ ఎఎస్సై ఎన్.వూర్ధచంద్రకు వచ్చిన సమాచారం మేరకు ఏటిగైరంపేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా చింతపల్లి మండలం బైలుకించంగి గ్రామానికి చెందిన బాపని రవికుమార్(27) ఒరిస్సా రాష్ట్రం రాళ్లగెడ్డ గ్రామం వద్ద తనకి తెలిసిన వారి పొదు భూముల్లో గంజాయి పండించి తానే అమ్ముతూ ఉండేవాడు. అదే విధంగా ఈ నెల 7న పిన్నకగారి వైతన్యకుమార్, కురుపు శంకరయ్యలకు గంజాయి అమ్మి ఆ గంజాయిని తన మోటారు సైకిల్‌పై అక్రమంగా రవాణా చేస్తుండగా ఏటిగైరంపేట వద్ద ఎఎస్సై మధ్యవర్తుల సమక్షంలో అరెస్టు చేసి 24 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ద్విచక్ర వాహనాన్ని, రెండు సెల్‌ఫోన్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ రమణయ్య, గొలుగొండ ఎస్సై నారాయణరావు పాల్గొన్నారు.

తెలంగాణలో రూ.1.10లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపట్టాం: నితిన్ గడ్కరీ

కేంద్రం ప్రభుత్వం మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. గతిశక్తి ద్వారా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. వరంగల్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఇప్పటి వరకు రూ.లక్షా పదివేల కోట్ల ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. భాజపా ప్రభుత్వం తెలంగాణ కోసం అంకిత భావంతో పని చేస్తోందని

(మిగతా 2లో)

ఘనంగా వై.యస్.ఆర్ రైతు దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ 2022 లో పంట నష్టపోయిన రైతులకు లబ్ధి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. శనివారం అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో రాష్ట్ర స్థాయి రైతు దినోత్సవ కార్యక్రమంలో 2022 ఖరీఫ్ లో పంటలు నష్టపోయిన 10.20 లక్షల మంది రైతన్నలకు చెప్పిన మాట ప్రకారం ఈ ఖరీఫ్ ప్రారంభంలోనే రూ.1,117.21 కోట్ల బీమా పరిహారాన్ని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా ముఖ్యమంత్రి జమ చేశారు. వ్యవసాయ ఉత్పాదకాల నాణ్యత నిర్ధారణ కోసం రూ.63.96 కోట్ల వ్యయంతో నిర్మించిన డా. వైఎస్సార్ అగ్రిటెస్టింగ్

(మిగతా 2లో)

కిడ్నాప్ చేసి.. బలవంతంగా పాదాలు నాకించి: మధ్యప్రదేశ్‌లో మరో దారుణం

గ్వాలియర్: ఆదివాసీ యువకుడిపై ఓ వ్యక్తి మూత్రవిసర్జనకు పాల్పడిన దారుణ ఘటన మరవకముందే మధ్యప్రదేశ్‌లో మరో అమానవీయ ఘటన వెలుగులోకి వచ్చింది. ఓ యువకుడిని కిడ్నాప్ చేసిన కొందరు వ్యక్తులు.. కదిలే కారులో అతడిని చితకబాదారు. అంతటితో ఆగకుండా అతడితో బలవంతంగా తమ పాదాలు నాకించి విక్రతంగా ప్రవర్తించారు.

ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ గా మారింది. ఓ యువకుడిని బలవంతంగా కారులోకి ఎక్కించుకున్న కొందరు.. మార్గమధ్యంలో అతడిపై దాడికి పాల్పడినట్లుగా ఆ వీడియోలో ఉంది. చెప్పులతో అతడి ముఖంపై తీవ్రంగా కొడుతూ.. అభ్యంతరంగా తిట్టారు. ఆ తర్వాత ఇద్దరు యువకులు అతడితో బలవంతంగా తమ పాదాలు నాకించారు. ఈ తతంగమంతా కారులో ఉన్న మరో వ్యక్తి వీడియో తీశాడు. ఈ వీడియో కాస్తా వివాదాస్పదంగా మారడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ ఘటన గత శుక్రవారం చోటుచేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. బాధితుడు, నిందితులందరూ గ్వాలియర్ జిల్లాలోని దబ్రా ప్రాంతానికి చెందినవారని పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని, మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. అయితే, నిందితులు ఆ యువకుడిపై ఎందుకు దాడి చేశారనేది మాత్రం పోలీసులు వెల్లడించలేదు.

నిలిచిన అమర్‌నాథ్ యాత్ర.. చిక్కుకుపోయిన తెలుగు యాత్రికులు

జమ్ము: భారీ వర్షాల కారణంగా వరుసగా రెండో రోజు అమర్‌నాథ్ యాత్ర నిలిపివేయింది. జమ్ము-శ్రీనగర్ హైవే పై కొండచరియలు విరిగిపడటంతో.. పహల్గం, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేశారు. దీంతో ఈ యాత్రకు వెళ్లిన వేలాది మంది భక్తులు బల్తాల్, నున్వాన్ బేస్, భగవతి నగర్ బేస్ క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రతికూల వాతావరణం కారణంగా పంచతర్ణి ప్రాంతంలో దాదాపు 1500 మంది యాత్రికులు చిక్కుకుపోయారు. వీరిలో 200 మంది వరకు తెలుగు యాత్రికులు ఉన్నట్లు సమాచారం.

ఈ తెల్లవారుజామున కురిసిన వర్షాలకు రాంబన్ పట్ట కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిని మూసివేశారు. ఈ నేపథ్యంలోనే అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. యాత్రికులు జమ్ము నుంచి బయల్దేరకుండా నిలిపివేసినట్లు చెప్పారు. ఇప్పటికే యాత్ర మధ్యలో ఉన్నవారిని బేస్ క్యాంప్‌ల్లోనే ఉంచినట్లు తెలిపారు.

ప్రతికూల వాతావరణం కారణంగా శుక్రవారం కూడా యాత్రను నిలిపివేశారు. దీంతో యాత్రికులను సమీపంలోని బేస్‌క్యాంప్‌లకు తరలించారు. ఈ ఉదయం వారిని యాత్ర కొనసాగించొద్దని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం యాత్రికులంతా షెల్టర్ స్టేషన్లలో సురక్షితంగానే ఉన్నారని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత యాత్రను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

62 రోజుల పాటు జరిగే వార్షిక అమర్‌నాథ్ యాత్రలో దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొంటారు. దక్షిణ కశ్మీర్ హిమాలయాల్లో 3,888 మీటర్ల ఎత్తులో ఉండే మంచు శివలింగాన్ని దర్శించుకునేందుకు యాత్రికులు పోటెత్తుతారు. ఈ ఏడాది కూడా జులై 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమవ్వగా.. ఇప్పటివరకు 82వేల మందికి పైగా దర్శించుకున్నారు. ఆగస్టు 31 వరకు యాత్ర కొనసాగనుంది.

పంచాంగం

ఆదివారం 09-07-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : బ. సప్తమి రా. 01.03
నక్షత్రం : ఉత్తరాభాద్ర రా. 01.04
వర్జ్యం : ఉ. 11.26 ల 12.56

విశాఖలో అన్నీ దోచేశారు..? వైకాపా ప్రభుత్వం పై గంటా ఆగ్రహం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రుషికొండ బీచ్‌కు జగన్ ప్రభుత్వం ఎంట్రీ టికెట్లు పెట్టడంపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ట్విటర్ వేదికగా వైకాపా అరాచకాలపై ధ్వజమెత్తారు. "వైజాగ్‌లో తాకట్టు పెట్టాల నుకున్నవన్నీ పెట్టేశారు.. అమ్మాల నుకున్నవన్నీ అమ్మేశారు.. కూల్చాల నుకున్నవన్నీ కూల్చేశారు.. వేయాల నుకున్న పన్నులన్నీ వేశారు. ఇపు డేమో బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజులు, ఎంట్రీ ఫీజులు" అని గంటా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"విశాఖ అంటే అందమైన బీచ్‌లు గుర్తొస్తాయి. సముద్రతీరంలో కాసేపు సేదదీరితే ఒత్తిడి తగ్గుతుందని విశాఖ వాసులు సాయంత్రం అలా బీచ్‌కు వెళ్తుంటారు. ఇకపై 'బ్లూ' ఫ్లాగ్ గుర్తింపు ఉన్న రుషికొండ బీచ్‌కు వెళ్లాలంటే 20 రూపాయలు ఎంట్రీ ఫీజు పెట్టడంతో ప్రకృతి ప్రేమికుల నుంచి తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే బీచ్‌ల వద్ద పార్కింగ్ ఫీజు కింద ద్విచక్రవాహనాలకు రూ.10, కార్లకు రూ.30, బస్సులకు రూ.50 వసూలు చేస్తున్నారు. ఇప్పుడేమో బీచ్‌లోకి వెళ్లాలంటే ఎంట్రీ ఫీజు. తీరం అందాలు ఆస్వాదించడానికి ప్రభుత్వమే అధునాతన హంగులతో బీచ్‌లను అభివృద్ధి చేసి పర్యాటకులను, నగరవాసులను ఆకట్టుకోవాల్సింది పోయి.. ఎంట్రీ ఫీజులు పెట్టి పర్యాటకుల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం ఎంట్రీ టికెట్లపై వెంటనే పునరాలోచన చేయాలి" అని గంటా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

(మొదటి పేజీ తరువాయిలు)

వేదన భరితం అర్చక జీవితం

ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పెద్దల ఆదరణలేక బీదరికంలో అలమటిస్తున్నారని వీరందరినీ తగిన విధంగా ఆదుకోవడానికి మొట్టమొదటిగా బ్రాహ్మణ సంఘాలు ప్రణాళికలు తయారు చేయాలని, వెంటనే బాధితుల వివరాలు సేకరించాలని కోరారు. హిందూమతానికి, భారతీయ సంస్కృతికి అర్చక పురోహితులే అసలు సిసలైన ప్రతినిధులని, అన్యులకు సాధ్యంకాని ఆగమాలను అభ్యసించి, నిరంతరం నారాయణ సేవలోని నిమగ్నమై, సర్వేజనా సుఖినోభవంతు అంటూ యావత్ ప్రజాసిస్తీ ఆశీర్వదిస్తూ భగవంతుని కృపాకటాక్షాలు భక్తులకు లభింపచేసే కార్యక్రమంలో నిమగ్నమైన అర్చకులు, వివిధ సాంప్రదాయ కార్యక్రమాలలో తమదైన శైలిలో వ్రత విధానాలతో, వివిధానాలతో అయా కార్యక్రమాలను వేదోక్తంగా నిర్వహించే పురోహితులు సమాజంలో కొంతమంది వ్యక్తులచే న్యూనత భావంతో చూడబడుతున్నారని, అలా చూసేవారు కేవలం అనగాహనాలోపంతోమాత్రమే ప్రవర్తిస్తున్నట్లుగా భావించి వారిని సంస్కరించాలని జీవీఎల్ అన్నారు. సినిమాలలోను, టీవీలలోను, పురోహితులు మరియు జ్యోతిష్కులు బ్రాహ్మణుల వేషధారణలో ఉండి వివిధవానాలను హాస్యం కోసం హేళన చేస్తున్నారని, ఇది తమ తల్లిదండ్రులను అపహాస్యం చేయడంవంటిదేనని ఆయన అన్నారు.

బ్రాహ్మణులంతా ఏయే వృత్తులలో ఉన్నవారైన సంఘటితమై ఒకరికొకరం అన్నట్లుగా ధృడమైన స్నేహబంధంతో కలిసికట్టుగా ఒకే బాటలోకి రావాలని, దేశంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి చెందిన అనేక కులాల ప్రజల సంఖ్యకంటే బ్రాహ్మణుల సంఖ్య అధికంగా ఉండని, కానీ ఏకత్వం లేనికారణంగా వీరిని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని అందరూ గ్రహించవలసిన సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు.

తొలుత ప్రారంభోపన్యాసం చేసిన ఉత్తరాంధ్ర జిల్లాల అర్చక సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి అయిలూరి శ్రీనివాసదీక్షితులు మాట్లాడుతూ రకరకాల కక్షసాధింపు చర్యల ద్వారా ఉన్మత్తాధికారులు, దేవాదాయశాఖ మంత్రులు అర్చకులను చాలా చిన్నమాపు చూడడమే కాకుండా అనేక అవస్థలకు గురిచేస్తున్నారని, అర్చకులకు న్యాయబద్ధంగా రావలసిన వేతనాలు, ఇతరత్రా ప్రయోజనాలను రాకుండా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వానికి, అర్చకులకు మధ్య కొంతమంది అనవసరమైన వ్యక్తులు అపోహలు సృష్టించి అర్చకులకు తీవ్ర అన్యాయం కలిగిస్తున్నారని, ఎంపీ జీవీఎల్ నరసింహారావు వంటి మేధావులు దేవాదాయ శాఖ మంత్రితో అర్చకుల సమస్యలు చర్చించి వారికి అవగాహన చేసి న్యాయం లభింపచేయాలని కోరారు.

అర్చక సంఘం అధ్యక్షులు కొత్తలంక మురళీకృష్ణ మాట్లాడుతూ టీవీ డిబేట్లలో జీవీఎల్ ప్రత్యర్థులను తన మేధాశక్తితో సునాయాశంగా మట్టికరిపిస్తూ ఉంటారని, జీవీఎల్ డిబేట్లకు తాను వీరాభిమానినని ఆయనను ప్రశంసించారు. ఇటువంటి మేధావులు తమ సమస్యలు వినేందుకు ఈ కార్యక్రమానికి హాజరవడం ఆనందం కల్గిస్తోందని, తమ సమస్యలు పరిష్కరించే నాథుడు లభించినట్లుగా భావిస్తున్నామని అన్నారు. అర్చకులకు, పురోహితులకు, ఎంపీ జీవీఎల్ గారికి ఒక వేదికను ఏర్పాటు చేసి అర్చకుల సమస్యలు పెద్దలు వినేలా ఏర్పాటు చేసిన విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని మురళీకృష్ణ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన విశాఖ సమాచారమ్ అధినేత సూరంపూడి వీరభద్రరావు మాట్లాడుతూ భారతీయ బ్రాహ్మణ కళ్యాణ మహాసంఘం అనే జాతీయస్థాయి సంక్షేమసంఘం తరపున ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అపదలో ఉన్న అర్చక పురోహితులను ఆదుకోవడానికి ఈ సంఘం పనిచేస్తోందని, ఎవరికి ఎటువంటి అవసరం వచ్చినా తమను సంప్రదించాలని కోరారు. వేదపండితులకు పెన్షన్ లభించవలసిందిగా సంఘం విశేషంగా కృషిచేస్తోందని, ఉత్తరాంధ్ర జిల్లాలలోని వృద్ధులైన వేదపండితులకు వారి అవసరాల నిమిత్తం సహాయం అందజేసే ఒక బృహత్తర కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. ఎవరికి వారు తమకు తామూ ఒంటరిగా భావించవద్దని ప్రతీ ఒక్కరి కోసం సంఘం పనిచేస్తుందని ఏ విధమైన సమస్య ఎదురైనా ధైర్యంగా సంఘం దృష్టికి తీసుకురావాలని కోరారు.

బీజేపీ నాయకురాలు సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ సమాజానికి ఆధ్యాత్మిక నేత్రాల వంటి అర్చకులు ఇకపై బాధలకు గురికాకుండా ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవస్థను వారికోసం ఏర్పాటు చేద్దామని, ప్రతీఒక్కరూ తమకు తోచినట్లుగా అర్చకులకు సహాయ సహకారాలు అందిస్తూ వారిలో నూతనోత్తేజం నింపాలని కోరారు. అర్చకులు ఎవరిచేతనైనా అవమానించబడినట్లయితే సహించవద్దని వెంటనే న్యాయం కోసం పోలీసులను, సంఘాల పెద్దలను కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

విశ్వహిందూ పరిషత్ నాయకులు పూడిపెద్ది శర్మ మాట్లాడుతూ అర్చక పురోహిత వృత్తి పార్టైమ్ ఉద్యోగంలా మిగిలిపోయిందని, వారు పూర్తిస్థాయిలో వృత్తిని కొనసాగించలేక, మరొక ఉద్యోగం చేయలేక నలిగిపోతున్నారని వారికి సర్వరం చేయూతనందించాలని కోరారు. ఏపీటీవీఏఎస్-ఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడేపల్లి ప్రభాకరరావు మాట్లాడుతూ బ్రాహ్మణులు అందరూ వృత్తి భేదం లేకుండా సంఘటితం కావాలని, నైపుణ్యం పెంచుకోవడంతోబాటు ఆర్థికంగా బలపడే కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. తెలగాణ్య బ్రాహ్మణ సంఘం నాయకులు చాడ రవికిరణ్ మాట్లాడుతూ బ్రాహ్మణులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని, సామాజికంగా అన్నివర్గాల వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ తమను, తమస్థాయిని మరింత పెంచుకోవాలని కోరారు.

భారతీయ బ్రాహ్మణ్ కళ్యాణ్ మహాసంఘ్ విశాఖనగర అధ్యక్షులు జగన్నాథరాజు మాట్లాడుతూ పోరాటానికి బాధితులు సన్నద్ధులు కావడం, పోరాటం ద్వారానే విజయం సాధించడం మనకు స్వాతంత్ర్య సమరయోధులు నేర్పించారని, మాకు ఎవరూ లేరు అనే నిరాశ అర్చకపురోహితులలో ఉండరాదని, అనర్థములను ఏ విషయంలోనూ ఆశ్రయించవద్దని, వారికోసం బ్రాహ్మణ కళ్యాణ మహాసంఘ్ ఏ సహాయానికైనా సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. న్యాయపరమైన ఏ విషయంలోనైనా న్యాయవాదిగా తాను ముందుంటానని, బ్రాహ్మణ సమాజం అగ్రకులంగా వాస్తవ స్థితికి చేరుకునేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని కోరారు. భారతీయ బ్రాహ్మణ్ కళ్యాణ్ మహాసంఘ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గంటి రవికుమార్ మాట్లాడుతూ ఆర్థికంగా చితికిపోయిన బ్రాహ్మణ కుటుంబాలను ఆదుకునేందుకు తాము ఒక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నామని త్వరలోనే తగిన నిధులు సమకూర్చుకుని సహాయ కార్యక్రమాలు ప్రారంభిస్తామని ప్రకటించారు. రవీంద్రనగర్ అర్చక సంఘం అధ్యక్షులు పంతుల వెంకటరమణ మాట్లాడుతూ అర్చకపురోహితులు తమతమ కన్యలను పురోహిత వృత్తిలో ఉన్నవారికి ఇచ్చి వివాహాలు చేసేందుకు ముందుకు రావాలని, ఉద్యోగులు పట్ల మోజు పెంచుకోవద్దని, తమ వృత్తిని తామే కించపరుచుకోవద్దని హితవుపలికారు.

తొలుత స్థానిక సంచాలకం బ్రాహ్మణసంఘం పెద్దలు ఎంపీ జీవీఎల్ నరసింహారావును ఘనంగా సత్కరించి అప్పన్న ఫోటో, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కలిగొట్ల సుబ్రహ్మణ్యం, ప్రఖ్యాత మెజీషియన్ రవిశంకర్, ఆయుర్వేద నిపుణులు రామారావు, అయల సోమయాజుల రామశర్మ, డి.ఎన్.ఎన్.న్యూస్ చిలకమర్తి సాయిరాం, కథరీనారాం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వం భారాసా : మోదీ

శంకుస్థాపన అనంతరం పార్టీ నేతలు మాట్లాడారు. ఆ తర్వాత మరోసారి మోదీ ప్రసంగించారు. భద్రకాళి, సమ్మక్క, సారలమ్మ, రుద్రమదేవిలను ప్రధాని స్మరించుకున్నారు. సమ్మక్క- సారలమ్మ పొరుషానికి ప్రతీకలని చెప్పారు. రాణి రుద్రమ పరాక్రమానికి చిరునామా అయిన వరంగల్‌కు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వంపై మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.'' కేసీఆర్ ప్రభుత్వం అవినీతిని పెంచి పోషిస్తోంది. అత్యంత అవినీతి ప్రభుత్వం. కేసీఆర్ సర్కారు అవినీతి దిల్లీ వరకూ పాకింది. కేంద్రం ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతుంటే.. మరి రాష్ట్రం ఏం చేస్తోంది. అభివృద్ధి కోసం కొన్ని రాష్ట్రాలు కలిసి పని చేస్తుంటాయి. తొసారి అవినీతి కోసం రెండు రాష్ట్రాలు కలిసి పని చేయడం దౌర్భాగ్యం. ఇలాంటి అవినీతి చూసిందుకేనా.. యువత ఆత్మబలిదానాలు చేసింది" అంటూ మండిపడ్డారు.

కేంద్రప్రభుత్వాన్ని విమర్శించడమే కేసీఆర్ సర్కారు పనిగా పెట్టుకుందని మోదీ విమర్శించారు. ఇలాంటి కుటుంబ పాలనలో రాష్ట్రం చిక్కుకుంటుందని ప్రజలు అనుకోలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అవినీతి పాలనను దేశమంతా చూసిందని, కేసీఆర్ అవినీతి పాలనను చూస్తూందని అన్నారు. ఈ రెండు పార్టీలను పత్తలేకుండా చేస్తామన్నారు. '' కేసీఆర్ ప్రభుత్వం.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది. యువతను మోసం చేసింది. లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. టీఎస్‌పీఎస్‌సీ స్కామ్ ద్వారా కేసీఆర్ ప్రభుత్వం యువతను మోసం చేసింది. తెలంగాణ వర్సిటీలో 3 వేల అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాలల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పోస్టులు భర్తీ చేయకుండా విద్యార్థులకు ద్రోహం చేశారు." అని మోదీ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వంపై సర్పంచ్‌లందరూ ఆగ్రహంతో ఉన్నారని మోదీ అన్నారు. గ్రామపంచాయతీలకు కేంద్రం నేరుగా నిధులిస్తోందని, గత 9 ఏళ్లలో కేంద్రం రూ. లక్ష కోట్లుకుపైగా నిధులిచ్చిందని చెప్పారు. మద్దతు ధర ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చామన్నారు. '' తెలంగాణకు మెగా టెక్స్‌టైల్ పార్క్ ఇచ్చాం. ఎస్సీలు, ఎస్టీలు, పేదలను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసింది. ఆదివాసీ గ్రామాలకు ఎలాంటి మౌలిక సౌకర్యాలు కల్పించట్లేదు. మేం ఆదివాసీ ప్రాంతాల్లో ఆరులైన్ల రహదారులు వేస్తున్నాం. కేంద్రం ఇన్ని చేస్తుంటే.. మరి రాష్ట్రం ఏం చేస్తోంది?" అని మోదీ ప్రశ్నించారు.

ఆధార్‌తో పాన్ లింక్ చేయకుంటే ఇకపై రక్షణ

లింక్ చేయకుంటే క్రెడిట్, డెబిట్ దరఖాస్తు చేసుకోలేరు. బ్యాంకు ఖాతా ప్రారంభించలేరు. డీమ్యాట్ ఖాతా కూడా ఓపెన్ చేయలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ ప్రీమియం ఉన్న బీమా పాలసీలను చెల్లించలేరు. అంతే కాదు కొత్త మోటారు వాహనాలను కొనుగోలు చేస్తే అధిక పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

పాన్ పని చేయకుంటే రూ.1,00,000 కు మించిన సెక్యూరిటీల కొనుగోలు కానీ విక్రయం చేయలేరు. రూ.10 లక్షల కంటే ఎక్కువ ఆస్తులు కొనుగోలు చేయలేరు. ఇవే కాకుండా ఆర్థిక లావాదేవీల్లో చాలా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి రావొచ్చు. ఇప్పటికీ ఆధార్ తో పాన్ లింక్ చేయని వారు ఇప్పుడు కూడా చేసుకోవచ్చు.

కానీ.. అందుకు 30 రోజుల సమయం పడుతుంది. అప్పటి వరకు పాన్ కార్డు పని చేయదు. మీరు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు జరపలేరు. ఇప్పుడు కూడా మీరు ఆధార్ తో పాన్ కార్డును లింక్ చేసుకోవచ్చని సీబీడీటీ తెలిపింది. కానీ మీ పాన్ కార్డు నెల రోజుల పాటు పని చేయదు. ఉదహరణకు మీరు జులై 9న రూ.1000 చెల్లించి ఆధార్ పాన్ లింక్ చేస్తే.. మీ పాన్ ఆగస్ట్ 8 నుంచి పని చేస్తుంది.

పేదలకు ఉన్నత విద్యను చేరువ చేసిన వ్యక్తి వైఎస్ఆర్

ఏయూ ఉద్యోగులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా వెంటనే రాష్ట్రంలోనే తొలి విగ్రహాన్ని ఏయూలో ఏర్పాటు చేసామన్నారు. నేడు మాజీ ఎమ్మెల్సీ ఎన్.శేషారెడ్డి సహకారంతో కాంస్య విగ్రహం ఏర్పాటు చేసామన్నారు. అదే విధంగా ఏయూలో చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఎన్.వి.ఎ. (ప్రేయర్ హాల్ ఆధునికరణకు సైతం టీటీడీ నుంచి రూ 50 లక్షలు మంజూరు చేయడం పట్ల వై.వి సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తండ్రిని మరపించే విధంగా నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు.

అనంతరం శేక్ కట్‌చేసి వేడుకల్లో వై.వి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూలో మెక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తూ వర్సిటీలో మెక్కను నాటారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.శేషా రెడ్డి , ఎమ్మెల్సీ పదురు కళ్యాణి, కుంభ రవిబాబు, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య టి.కోభక్రి,అకడమిక్ డీన్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, వివిధ విభాగాధిపతి ఆచార్య టి.పారోన్ రాజు, ఏయూ ఎస్సీ,ఎస్టీ బిసి-సి ఆచార్యుల సంఘం అధ్యక్షుడు ఆచార్య పి.అర్జున్, పంచకర్ల రమేష్ బాబు, జాన్ వెస్లీ, రైనెల విజయ్ కుమార్, కోళ్ల స్వాతి రాణి, ఏయూ ఆచార్యులు, పరిశోధకులు,ఉద్యోగులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఇనాందారులకు తీరలో పాస్ పుస్తకాలు

పెట్ల ఉమాశంకర్‌గణేష్ తెలిపారు. శనివారం ఆయన ఆఫీస్‌లో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏలేశ్వర సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 325 మందికి నైయస్సార్ భరోసా అందజేశామన్నారు. ఇప్పుడు పూర్తి స్థాయిలో హక్కు పట్టాల ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు హక్కు దారులు పొందుతారని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వ హయంలో మంజూరు కావడం ఆనందగా ఉందన్నారు. ఇందులో భాగంగా గొలుగొండ మండలం ఎల్లవరం ఇనాం భూమిని 128 ఎకరాలు ఉండగా ఆ భూములు ప్రభుత్వం ద్వారా 180 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటి చైర్మన్ చిటికెల భాస్కరీనాయుడు, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిజాబు, కొత్తమల్లంపేట సర్పంచ్ పోలిశెట్టిరాజుబాబు, పాతమల్లంపేట సర్పంచ్ లక్ష్మి సత్యనారాయణ, మండల వైస్ ఎంపిపి ఆదినారాయణ పాల్గొన్నారు.

తెలంగాణలో రూ.1.10లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపట్టాం: నితిన్ గడ్కరీ

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మోదీ ప్రధాని అయ్యాక జాతీయ రహదారులు మెరుగయ్యాయన్నారు. " రాష్ట్రం కోసం కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టాం. రూ.1900 కోట్లతో హైదరాబాద్-వరంగల్ రహదారిని మంజూరు చేశాం. ఇవాళ రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయనున్నాం. దీని ద్వారా 3 వేల ఉద్యోగాలు వస్తాయి." అని కిషన్‌రెడ్డి అన్నారు.

ఏసీ ఛైర్‌కార్ టికెట్లపై 25% డిస్కౌంట్

పథకంలో ముందుకొచ్చింది. అనుభూతి, విస్టాడోమ్ కోచ్‌లు కలిగిన రైళ్లు సహా ఏసీ ఫైర్ కార్, ఎగ్జిక్యూటివ్ తరగుతులు కలిగిన అన్ని రైళ్లకూ ఈ స్కీమ్ వర్తిస్తుందని రైల్వే బోర్డు తెలిపింది.

డిస్కౌంట్ అనేది బేసిక్ ఫేర్‌లో గరిష్ఠంగా 25 శాతం వరకు ఇవ్వనున్నారు. రిజర్వేషన్, సూపర్ ఫాస్ట్ సర్‌ఛార్జి, జీఎస్టీ వంటి ఇతర ఛార్జీలు మాత్రం అదనంగా వర్తిస్తాయి. గడిచిన 30 రోజుల్లో 50 శాతం కన్నా తక్కువ ఆక్యుపెన్సీ కలిగిన రైళ్లను పరిగణనలోకి తీసుకోవచ్చని పేర్కొంది. డిస్కౌంట్ నిర్ణయించే ముందు ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను సైతం పరిగణనలోకి తీసుకోనున్నారు. ఆక్యుపెన్సీని బట్టి రైలు ప్రయాణించే మొత్తం మార్గానికి, లేదా ఎంపిక చేసిన స్టేషన్ల మధ్య కూడా ప్రయాణానికి డిస్కౌంట్ వర్తింపజేయొచ్చని తెలిపింది. డిస్కౌంట్ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని, ఇప్పటికే బుక్ చేసుకున్న వారికి ఇది వర్తించదని తెలిపింది. హలిడే, స్పెషల్ స్పెషల్ రైళ్లకు ఈ స్కీమ్ వర్తించదని రైల్వే బోర్డు స్పష్టంచేసింది.

ఘనంగా వై.ఎస్.ఆర్ రైతు దినోత్సవం

ల్యాబ్‌లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి ప్రారంభించగా, జిల్లా స్థాయిలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మరియు అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి , పశుసంవర్ధక శాఖ అధికారి రామకృష్ణ , జిల్లా మత్స్యశాఖ అధికారి విజయ , అగ్రికల్చర్ అసిస్టెంట్లు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 09-07-2023

పండితులసంభాషణల్లో తెలుగు సంవత్సరాల పేర్లు

తెలుగు సంవత్సరాల పేర్లు ప్రభవ, విభవ, శుక్ల, ప్రమోదూత అని ఇలా 60 ఉంటాయి. పూర్వం పండితులు తమ చుట్టూ ఉన్న వారికి అర్థం కాకుండా ఉండాలనో, అర్థాలు తెలిస్తే చిన్నబుచ్చుకుంటారనో తెలియదు కానీ తమ సంభాషణల్లో కొన్ని పదాలకు బదులు ఆ అర్థాలు వచ్చే సంవత్సరాల పేర్లు వాడేవారు. వాటిలో కొన్ని తిట్లూ, కొన్ని ప్రశంసలూ, అడపా దడపా విమర్శలూ కూడా ఉంటాయి. వాటి గురించి చెప్పుకుందాం సరదాకి.

' ఒరే! వాడొట్టి ఇరవై ఐదూ, ఇరవై ఆరు రా' అన్నాడంటే 'వాడు గాడిద కొడుకు' అని తిడుతున్నాడని అర్థం. 25వ సంవత్సరం పేరు 'ఖర' (అంటే గాడిద). 26వ సంవత్సరం పేరు నందన (అంటే కొడుకు).

' నీ కొడుక్కేంట్రా 'ఇరవై తొమ్మిది'. గొప్పింటి సంబంధాలు వస్తాయి' అంటే మన్మథుడని. 29వ సంవత్సరం పేరు 'మన్మథ '.

'వాడికోసారి 'నలభై' జరిగినా తెలిసి రాలేదు' అంటే 'పరాభవం జరిగినా' అని. 40వ సంవత్సరం ' పరాభవ'.

'వాడి కూతురికి సంబంధాలు రావడం కొంచెం కష్టంరా 'ముప్పయి' , 'ముప్పై మూడు' కదా! ' అన్నాడంటే 'రూపవతి కాదని' అర్థం. 30వ సంవత్సరం 'దుర్ముఖి' 33వ సంవత్సరం 'వికారి'.

' నీ నలభై ఎనిమిది' కి కారణమేంటో తెలుసుకోవచ్చా?' 48వ సంవత్సరం పేరు 'ఆనంద'.

' వాడితో వాదనెందుకురా వాడో 'యాభై అయిదు '. అంటే బుద్ధిలేనివాడని అర్థం. 55వ సంవత్సరం 'దుర్మతి'.

'అబ్బ వాళ్ళ పిల్లలతో వేగలేమండీ! అందరూ 'నలభై ఒకటి' లే' అంటే కోతులూ కప్పలూ అని అర్థం. 41వ సంవత్సరం 'ప్లవంగ'.

' వాడనలే 'ముప్పై ఎనిమిది' జాగ్రత్తగా మాట్లాడు. అంటే కొంచెం కోపిష్టి అని. 38వ సంవత్సరం పేరు 'క్రోధి.

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రస్తుత వైసిపి ప్రభుత్వం టిడిపి నాయకులపై అక్రమ కేసులను బనాయిస్తుందని టిడిపి నాయకులు అన్నారు. శుక్రవారం కాకినాడ నగర టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్ సభను సాంబమూర్తి నగర్లో ఉన్న ఓ ఫంక్షన్ హాల్లో కాకినాడ సిటీ టిడిపి ఇన్చార్జ్ వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి ప్రభుత్వ పాలన తీరును అక్కడికి హాజరైన నాయకులు ఎండగట్టారు. అధిక ధరలు, అవినీతి, అక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని మాఫియా చేసిందన్నారు.

జగన్ సలహాలు దారులను పెట్టుకొని ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తున్నారని వారు ఏనాడైనా సమావేశంను నిర్వహించి ప్రజల గురించి, సమస్యల గురించి చర్చించిన సందర్భాలు లేవన్నారు. సలహాదారుల వల్ల 21 వేలు కోట్లు దుబారా ఖర్చు అవుతుందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ఆ దుబారా ఖర్చు తగ్గిస్తామన్నారు. నిత్యవసర వస్తువుల పెంపు వల్ల 13 వేల కోట్ల రూపాయలు ప్రజలపై అధిక ధరల భారం పడిందన్నారు. వైకాపా పాలనలో సీఎం జగన్ అనునయాల దగ్గర అక్రమ సొమ్ము ఉందన్నారు. ఒకనాడు ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కాకినాడ రాష్ట్రస్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించిందని ఇవాళ గంజాయి, డ్రగ్స్, బియ్యం, భూకబ్జాలు వంటి వాటిలో కాకినాడకు పేరు దక్కిందన్నారు.

సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా ఒక టిడిపి పాలన రాష్ట్రంలో సాధ్యమని వారు చెప్పారు. అంతకు ముందు ఇంద్ర పాలెం జంక్షన్లో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సభా ప్రాంగణం వరకు ర్యాలీగా వెళ్లారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యనమల రామకృష్ణుడు, చిక్కాల రామచంద్ర రావు, నిమ్మకాయల రాజప్ప, జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్, పిల్లి అనంతలక్ష్మి, గొల్లపల్లి సూర్యారావు, అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు, పరిపెల్ల రాజేష్, వైని దాను, మోకా ఆనంద్ సాగర్, ఎండి తాజుద్దీన్, ఎవిడి మెంటారావు, మల్లిపూడి పీరు, పెంకే శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబి, కొల్లాబత్తుల అప్పారావు, నల్లమిల్లి వీరెడ్డి, మందాల గంగ సూర్యనారాయణ, అంబటి చిన్నా, ఒమ్మి బాలాజి, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, బొల్ల కృష్ణమోహన్, పేరాబత్తుల రాజశేఖర్, నరసింహదేవర విశ్వనాథం, తుమ్మల రమేష్, తుమ్మల సునీత, మీసాల సునీత, కలగ శివరాణి, మల్లిపూడి దీపిక, ఉండవల్లి వీరాజు, నాగిడి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బాడ్మింటన్ విజేతలకు బహుమతులు

విజయనగరం జిల్లా కేంద్రంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న జిల్లాస్థాయి అండర్-17, 19 బాలబాలికల షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ , డబుల్స్ ఛాంపియన్ షిప్ కమ్ సెలక్షన్స్ పోటీలను సందర్శించిన మన ఎమ్మెల్సీ, జిల్లా షటిల్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు.

ఈ సందర్భముగా, ఈరోజు జరిగిన అండర్-17 బాలుర సింగిల్స్, డబుల్స్, బాలికల సింగిల్స్, డబుల్స్, అలాగే అండర్-19 బాలుర సింగిల్స్, డబుల్స్, బాలికల సింగిల్స్, డబుల్స్ పోటీల విజేతలకు బహుమతులు మరియు ప్రసంశాపత్రాలు అందజేసారు.

ఈ సందర్భముగా, ఎమ్మెల్సీ మాట్లాడుతూ, ఎంపికైన అండర్ - 17 క్రీడాకారులు తే.22.07.2023దిన నెల్లూరులో జరుగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో, మరియు ఎంపికైన అండర్ - 19 క్రీడాకారులు ఈ నెలాఖరున తిరుపతిలో జరుగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శన చేసి మన జిల్లాకు మంచి పేరుప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో, యువజనసర్వీసుల శాఖాధికారి రామగోపాల్, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.కె.వి.శ్రీను, కార్యదర్శి వై.కుసుంబయ్య, ముఖ్య సలహాదారు డా.పాటూరు శ్రీరాములు, సహ కార్యదర్శి నున్న సురేష్, ఎమ్.ఎస్.ఇ.కె. ప్రసాద్, కార్యవర్గసభ్యులు ఆపర్తబాబా, జె.విజయరామరాజు, బహుదూర్ ఖాపా, శ్రీనివాసరావు, వి.డి.గిరి, కోచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పులి కడుపున పులే పుడుతుంది.. మీ బిడ్డగా సేవ చేస్తా: పాలేరులో షర్మిల

పాలేరు ప్రజల సాక్షిగా... పాలేరు మట్టి సాక్షిగా... ఈ రాజశేఖరరెడ్డి బిడ్డ పాలేరుకు రాజశేఖరరెడ్డి గారి పాలనను అందిస్తానని మాట ఇచ్చిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. శనివారం ఉదయం ఇడుపులపాయ వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్సార్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. ఆ తర్వాత ప్రత్యేక విమానంలో హైదరాబాద్ వేదుకొని, అక్కడి నుండి పాలేరుకు వెళ్లారు. పాలేరులో వైఎస్ 74వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... త్వరలో పాలేరులో పాదయాత్రను ప్రారంభించి, ఇక్కడే ముగిస్తానని చెప్పారు.

రైతులకు అండగా నిలబడతానని, ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టిస్తానని, పేద బిడ్డల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీలో దివంగత ముఖ్యమంత్రి పాలనను తీసుకు వస్తానని చెప్పారు. నేను మళ్లీ చెబుతున్నా.. రాజశేఖరరెడ్డి బిడ్డను.. పులి కడుపున పులే పుడుతుంది.. మీ బిడ్డగా మీకు నమ్మకంగా సేవ చేస్తానన్నారు. రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలన ప్రతి గడపకు చేరుస్తానని మాట ఇస్తున్నానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,800 కిలో మీటర్లు పాదయాత్ర చేశాను, త్వరలో మళ్లీ ఆ పాదయాత్రను పాలేరులో కొనసాగించి 4000 కిలో మీటర్లు పూర్తి చేసి ఇక్కడే ముగిస్తానన్నారు.

మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే పదవి అవుట్ ? .

మహారాష్ట్రలో ఎన్సిపీని చీల్చి, బీజేపీతో చేతులు కలిపి డిప్యూటీ సీఎం అయిన అజిత్ పవార్ ఇప్పుడు సీఎం పదవిపై కన్నేశారు. అదే సమయంలో ఎన్సిపీ రాక తర్వాత గతంలో శివసేనను చీల్చి సీఎం అయిన ఏక్ నాథ్ షిండేతో పాటు బీజేపీ ఎమ్మెల్యేల్లోనూ అసంతృప్తి పెరిగిపోతోంది. ఎన్సిపీలో ఇన్నాళ్లు పోరాడిన తాము బీజేపీ ఆధిపత్యం నిర్ణయంతో ఇప్పుడు అజిత్ పవార్, ఇతర నేతలతో కలిసి పనిచేయాల్సి రావడంపై రగిలిపోతున్నారు.

ఈ నేపథ్యంలో అజిత్ పవార్ ఎంట్రీతో సీఎం ఏక్ నాథ్ షిండే పదవికి ముప్పు తప్పదని శివసేనలోని ఉద్ధవ్ ధాక్రే వర్గం అంచనా వేస్తోంది. త్వరలో బీజేపీ షిండేతో సీఎం పదవికి రాజీనామా చేయిస్తుందని మాజీ మంత్రి, ఉద్ధవ్ తనయుడు ఆదిత్యధాక్రే సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కొన్ని రోజుల ముందు ఆదిత్య చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు మహారాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతున్నాయి.

ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వంలో పెద్ద మార్పు వస్తుందని ఆదిత్యధాక్రే ఇవాళ వెల్లడించారు. అజిత్ పవార్, మరో ఎనిమిది మంది ఎన్సిపీ ఎమ్మెల్యేలు ఆయన కేబినెట్లో చేరిన తర్వాత షిండే ముఖ్యమంత్రి కుర్చీ ప్రమాదంలో పడవచ్చని ధాక్రే అంచనా వేశారు.

ఇప్పటికే షిండేను రాజీనామా చేయాల్సిందిగా బీజేపీ కోరిందని ఆదిత్య తెలిపారు. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి) తిరుగుబాటుదారుడు అజిత్ పవార్ అతని అనుచరులు ప్రభుత్వంలో చేరిన తర్వాత బిజెపి ఏక్‌నాథ్ షిండే గ్రూపును పక్కనపెడుతోందనే ప్రచారం నేపథ్యంలో ఆదిత్య ధాకరే ఈ వ్యాఖ్యలు చేశారు.

మహారాష్ట్రలో గతంలో భాగస్వామ్యపక్ష లేని కాంగ్రెస్, ఎన్సిపిలతో కలిసిందనే సాకుతో శివసేనను చీల్చిన ఏక్ నాథ్ షిండే, సొంత పార్టీలో ప్రాధాన్యం దక్కడం లేదని ఎన్సిపిని చీల్చిన అజిత్ పవార్ ఇప్పుడు బీజేపీకి ఇబ్బందిగా తయారవుతున్నారు. ఈ నేపథ్యంలో షిండేను వదిలించుకునేందుకు బీజేపీ సిద్ధమవుతుందనే ప్రచారం ప్రాధాన్యం సంతరించుకుంటోంది.

మహారాష్ట్రలో పరిస్థితి చక్కబెట్టేందుకు బీజేపీ కేంద్ర కేబినెట్ విస్తరణకు కూడా సిద్ధమవుతోంది.

తండ్రికి నివాళులు అర్పించిన జగన్

కడప: ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కడప జిల్లా ఇడుపులపాయకు చేరుకున్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలో ఉన్న వైఎస్ ఘాట్ వద్ద జగన్ నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వైఎస్ ఘాట్‌లో జగన్ వెంట తల్లి విజయమ్మ ప్రార్థనల్లో పాల్గొన్నారు.

షెడ్యూల్ ప్రకారం 2 గంటలకు రావాల్సి ఉండగా 2.30 గంటలు ఆలస్యంగా జగన్ ఇడుపులపాయకు వచ్చారు. వైఎస్ మరణానంతరం తొలిసారిగా జయంతి కార్యక్రమంలో సాయంత్రం ప్రార్థనలు చేశారు. చెల్లెలు షర్మిళపై విభేదాలతోనే ఈ సారి సాంప్రదాయ ఆచారాలను జగన్ రెడ్డి పక్కన పెట్టాడని జనంలో వాదనలు వినిపిస్తోన్నాయి.

వాతావరణ పరిస్థితులకు అనుకూలంగానే ప్రాజెక్టులుండాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నగరాల్లో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పలు ప్రాజెక్టులు తయారు కావాలని, వాటి వల్లే ఆయా స్థానిక సంస్థల ఆర్థిక అవసరాలపైనా అవి ప్రభావం చూపుతాయని విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరుగుతున్న జి-20, యూ-20 సదస్సులో భాగంగా ఆమె వాతావరణ ప్రాజెక్టులపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె వాతావరణ ప్రాజెక్టుల్ని మదింపు చేసుకునేందుకు, ఆయా ప్రాజెక్టుల్ని అమలు చేసేందుకు కూడా నగరాల సామర్థ్యాన్ని పెంచడమే ప్రస్తుతం మన చేతిలో ఉన్న నవలగా అభివర్ణించారు. ఈ కార్యాచరణ ప్రణాళికలు, ప్రాజెక్టుల్ని అభివృద్ధి చేయడానికి అర్హంకుల్ని తొలగించడంలో కూడా ఆ వ్యవస్థ సహాయపడుతుందన్నారు. అందుకోసం నిధులు సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందని విశాఖ నగర మేయర్ అన్నారు. 'క్లయిమేట్ ఫైనాన్స్ ఇంప్లిమెంటేషన్ మెకానిజంను ప్రోత్సహించేందుకు విశాఖ ప్రయత్నాలు చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.

Rotary

CREATE HOPE in the WORLD

ROTARY CLUB OF GREATER VISAKHA

RI Dist. 3020 Club No. 223517

2023-24

Solicit your gracious presence on the occasion of the

Installation Ceremony of

Rtn P. Nagaraju
as President

Rtn M. Varma Raju
as Secretary
and their Team for 2023-24 of
ROTARY CLUB OF GREATER VISAKHA

Chief Guest
Dr. GVL Narasimha Rao
Member of Rajya Sabha

Installation Officer
Rtn. PDG CH. Kishore Kumar

Guest Of Honour
Rtn B. Bramhanandham, Asst. Governor

On Sunday, The 9th July, 2023 at 6.30 p.m

Venue: Mantris Hotel, Kalyanam Hall, Visakhapatnam.

6.30 to 7.00 PM: FELLOWSHIP
7.00 to 8.30 PM: MEETING
9.00 PM: DINNER

Rtn. G. Krishna Murthy
President-2022-23

Rtn. G. Vamsi Chakradhar
Secretary-2022-23

SRI KANCHI KAMAKOTI SANKARA MATHAM
VISAKHAPATNAM

INVITATION

With the Devine Blessings of
Sri Kanchi Kamakoti Peethaadheeswarulu Jagadguru
Sri Sri Sri Sankara Vijayendra Sarswati Sankaracharya Swami Varu
Sri Kanchi Kamakoti Sankara matham, Visakhapatnam
and
Musicians of Visakhapatnam
Collectively Organizing

STOTRA GANA JHARI

(Group Chanting of Selected Stotras and Slokas)
at

TTD Kalyana mandapam, MVP Colony, Visakhapatnam.
From 5:30 pm onwards on Sunday 9th July 2023

Chief Guest
Prof. Sri. Pulugurta Somaraju
Secretary, Gayatri Vidya Parishad
Visakhapatnam

Guest of Honor
Smt. Lakshmi Mandhata
Sampradya Patasala
Tirupathi

Program Conducted by
Smt. Dr. Pantula Rama
Sri. M.S.N. Murthy

Special Invitee
Smt. Suneeta Kotari
Director, A.P.& Telangana,
Sree Venkata Annamaacharya Seva Trust

We invite all the devotees to take part in this auspicious function

Executive Committee,
Sri Kanchi Kamakoti Sankara Matham,
Visakhapatnam.

Sankara matham Youtube Live Link will be shared at 4:30pm

వైకాపా మండల యువజన అధ్యక్షునిగా భాస్కర రావు నియామకం

పరవాడ, (విశాఖ సమాచారం): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం బొడ్డపువాని పాలెం గ్రామానికి చెందిన కంచిపాటి భాస్కరరావును పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు ఆదేశాల మేరకు పరవాడ మండల వైకాపా యువజన. అధ్యక్షుడిగా శనివారం నియమించినట్లు పత్రిక ప్రకటనలో తెలిపారు.

బహుజన ఉద్యోగుల సంఘం సమావేశం

నర్సీపట్నం, (విశాఖ సమాచారం): నర్సీపట్నం బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక బహుజన కార్యాలయంలో బహుజన ఉద్యోగుల సంఘ సమావేశం జరిగింది. ఉద్యోగ పదోన్నతి పొందిన ఆరుగురు సభ్యులకు సన్మానించడం జరిగింది. ధనార్జన అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలుపురు వక్తలు మాట్లాడారు. ముందుగా బొట్టా నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, పూలేల కృషి ఫలితంగా ఈ ఉద్యోగ ప్రమోషన్స్ మనకు దక్కుతున్నాయన్నారు.విజయకుమార్ మాస్టర్ మాట్లాడుతూ బహుజనులమైన మనమంతా కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే వంటి మహనీయులు ఆశయాలు కోసం నిరంతరం కృషి చేసేందుకు ముందుకు రావాలన్నారు. సింహాచలం మాస్టర్ మాట్లాడుతూ బహుజన ఉద్యోగులమైన మనము బహుజనుల కోసమే పని చేయాలని ఈ సందర్భంగా పిలుపు నిచ్చారు. బహుజన ఐక్యవేదిక నాయకులు వీరబాబు ఇంకా పలువురు వక్తలు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం రొలుగుంట, రావికమతం మండలాల ఎంఈవోగా పదోన్నతి పొందిన తలుపుల మాస్టర్, కోటవురట్ల నర్సీపట్నం మండలాల ఎంఈఓగా పదోన్నతి పొందిన రామారావు మాస్టారు, గొలుగొండ మండల ఎంఈఓగా పదోన్నతి పొందిన సత్యనారాయణ మాస్టారు, కొయ్యూరు ఎంఈఓగా పదోన్నతి పొందిన రాంబాబు మాస్టారు, పాయకరావుపేట హైస్కూల్ హెచ్ఎంగా పదోన్నతి పొందిన జాన్ ప్రసాద్ మాస్టర్, రాజుపేట ఇంగ్లీష్ టీచర్‌గా పదోన్నతి పొందిన ఎం.చిట్టియ్య మాస్టర్లను సాలువలు కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మరాజు మాస్టారు, బహుజన ఐక్య వేదిక నాయకులు గంగాధర్, పంతులు బాబు, బుజ్జిబాబు, సత్యనారాయణ, ప్రసాద్, సంజీవ్, దేవుడు, చిరంజీవి, అప్పారావు తదితర ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

దొంగతనం కేసును ఛేదించిన అరకు పోలీస్

అరకులోయ, (విశాఖ సమాచారం): అరకు వేలి మండలం సుంకరమెట్ట గ్రామంలో పాంగి సురేంద్ర ఇంటిలో కొంతమంది దుండగులు ప్రవేశించి వారిని గాయపరిచి వారి దగ్గర ఉన్న 1,20,000 నగదు రెండు తులాల బంగారం దోచుకుని పారిపోయారు పాంగి సురేంద్ర ఇచ్చిన రిపోర్టు మేరకు అరకు వేలి పోలీస్ ముమ్మరంగా దర్యాప్తు చేశారు ఈ దర్యాప్తులో 16 మంది ముద్దాయిలు పాల్గొన్నట్లు వెల్లడించారు. వీరి కోసం గాలింపు చర్యలు చేపట్టగా అరకు వెళ్లే రాజధాని కూడలి వద్ద బదు నిందితులను అరెస్టు చేశారు ఈ సందర్భం గా ఏలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఏ ఎస్ పి దిన రాజ్ అరకు వేలి సిఐ మరియు ఎస్సై లను ఎస్పీ అభినందించారు తదుపరి దుండగుల వద్ద నుండి అర తులాల బంగారువైను 5000 నగదు మరియు బి.డబల్ ఫొర్ డబల్ ఫైవ్ ఓడి 33బి 4455వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు అరెస్టు చేసిన ఐదుగురిని రిమాండ్ కు తరలించారు మిగతా 11 మంది కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని ఆయన అన్నారు. తొందరలోనే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అరకు వేలు సీఐ రుద్రరాజు ఎస్సై సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలీయ చాడీ పిల్లి, కృష్ణవేణి గారి సంతాప సభ కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): చాడి పిల్లి, కృష్ణవేణి సంతాప సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వాసుపల్లి . గణేష్ కుమార్ గారు విచ్చేసి, కృష్ణవేణి గారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వృద్ధులకు, పేదవారికి వస్త్ర దానం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి గారి కుటుంబ సభ్యులు, ఏవేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమానికి విప్లవాత్మక పథకాలు

కాకినాడ, (విశాఖ సమాచారం): అన్నదాతల సంక్షేమానికి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తోందని, ఈ విప్లవాత్మక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ ఎంపీ వంగా గీత అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లాలో డా. వైఎస్సార్ ఉచిత పంటల బీమా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖరీఫ్-2022లో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లిన రైతుల ఖాతాల్లో పంట బీమా పరిహారాన్ని జమచేసే ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి కార్యక్రమం నుంచి వర్చువల్‌గా ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్ల, జిల్లా వ్యవసాయ ప్రధాన అధికారి ఎన్.విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఫ్లోర్‌పర్సన్ ఎల్.ప్రసాద్, వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు, అధికారులు హాజరయ్యారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్ల తదితరులు పూల మాలలువేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి రైతు దినోత్సవం సందర్భంగా అన్నదాతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఖరీఫ్-2022 సీజన్‌కు సంబంధించి డా. వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకం లబ్ధి రూ. 12 కోట్ల మెగాచెక్‌ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతులు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యమిచ్చి, రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు వివరించారు. గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటుచేసి విత్తు నుంచి విక్రయం వరకు ప్రతిదశలోనూ రైతులకు అండగా నిలుస్తోందని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు.

అత్యంత పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక: కలెక్టర్ కృతికా శుక్ల

రైతులు బాగుంటే సమాజం బాగుంటుంది.. అందుకే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్ల అన్నారు. ఖరీఫ్-2022 సీజన్‌కు సంబంధించి డా. వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకం ద్వారా జిల్లాకు చెందిన 16,811 మంది రైతులకు రూ. 12 కోట్ల మేర లబ్ధి జరుగుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్ రైతు భరోసా, వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా, వై.ఎస్.ఆర్.యంత్ర సేవ, రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు పంపిణీవీ రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు.. ఇలా వివిధ పథకాలు, కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పథకానికి లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపికచేసి.. ఆర్‌బీకేల్లో సోషల్ ఆడిట్‌కోసం జాబితాలను ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. అత్యంత పారదర్శకంగా ఈ-క్రాప్, ఈ-కేవైసీ ఆధారంగా రైతు కేంద్రీకృత పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా జిల్లాకు ఆర్ ఒ సమీకృత వ్యవసాయ ప్రయోగశాలలు మంజూర్యాయని.. జగ్గంపేట లాబ్ట్ ప్రస్తుతం పనిచేస్తోందని.. రూ. కోటితో ఏర్పాటుచేసిన శంఖవరం లాబ్ట్ కూడా రైతులకు సేవలందించేందుకు సిద్ధమైందన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లోనూ మంచి దిగుబడులు సాధించి, కుటుంబం అంతా సుఖసంతోషాలతో హాయిగా ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నట్లు కలెక్టర్ డా. కృతికా శుక్ల పేర్కొన్నారు.

లబ్ధిదారుల మనోగతం

గతంలో ఎన్నడూలేని విధంగా గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతుల కోసం ఎన్నో చేస్తున్నారు. రైతుభరోసా పథకాన్ని క్రమంతప్పకుండా అమలుచేస్తూ మా ఖాతాల్లో నేరుగా లబ్ధి చేకూర్చుతున్నారు. పెట్టుబడికోసం బయటి నుంచి అధిక వడ్డీలకు అప్పులు తేవాల్సిన పరిస్థితి తప్పింది. పంటల బీమా పథకం కోసం మేము చెల్లించాల్సిన ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తోంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా రాయితీపై విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను కూడా అందిస్తోంది. మాకోసం ఇంత చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రికి జిల్లాలోని రైతులందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా.

దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే మేము పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తోంది. ధాన్యం సొమ్ము నేరుగా మా ఖాతాల్లో జమవుతోంది. పంట సాగుకు సంబంధించి ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామ వ్యవసాయ సహాయకులు సలహాలు ఇస్తున్నారు. మా వెన్నంటే ఉంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు వంటి ఓ గొప్ప వ్యవస్థను ఏర్పాటు చేసిన జగనన్నను జీవితంలో మరచిపోలేము.

అర్డిఓ కార్యాలయంలో కాకినాడ డివిజన్ స్థాయి ఎస్.పి., ఎస్.టి.

విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం

కాకినాడ, (విశాఖ సమాచారం): సామాజికంగా పెరిగిన సామరస్య భావన, చట్టాల పట్ల పెంపొందిన అవగాహన ద్వారా కాకినాడ డివిజన్ పరిధిలో ఎస్.సి., ఎస్.టి. వర్గాల పై దాడులు, దురాగతాల కేసులు గణనీయంగా తగ్గాయని, కాకినాడ ఆర్డిఓ ఎన్.వి.వి.సత్యన్నారాయణ తెలిపారు.

స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో కాకినాడ డివిజన్ స్థాయి ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. కాకినాడ ఆర్డిఓ ఎన్.వి.వి. సత్యన్నారాయణ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ అధికారుల మధ్య సమన్వయం, డివిజన్, జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పోషిస్తున్న చైతన్యవంతమైన పాత్రల కారణంగా కాకినాడ డివిజన్ పరిధిలో ఎస్.సి, ఎస్.టి. వర్గాల ప్రజలపై అరాచకాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించి, కాకినాడ డివిజన్ ను జిల్లాలోను, రాష్ట్రంలోను ఆదర్శవంతగా నిలబెడదామని అయన సభ్యులను, అధికారులను కోరారు. కాకినాడ డివిజన్ పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటి వరకూ 13 అట్రాసిటీ కేసులు నమోదైయ్యాయని, ఈ కేసుల్లో బాధితులకు ఎపిఆర్ నమోదైన వెంటనే 3.50 లక్షల సహాయాన్ని అదించడం జరిగిందన్నారు. అనంతరం గత సమావేశంలో సభ్యులు సూచించిన అంశాలపై రెవెన్యూ, పోలీస్, వెల్ఫేర్ శాఖలు చేపట్టిన చర్యలను అయన సభ్యులకు వివరించారు. తదుపరి నిర్వహించిన సమీక్షలో మండల స్థాయిలో ప్రతి నెల సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సభ్యులు కోరారు. దాడులు జరిగినే అడుకోవడం కన్నా అసలు దాడులే జరగకుండా నివారించే ముందస్తు సంసిద్ధత మెరుగైన విధానమని సభ్యులు భావన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ పంచాయితీలలో చెల్లించే వేతనాలు ఒక్కో గ్రామంలో ఒకలా ఉంటున్నాయని, అందరికీ సమానమైన వేతనాలు చెల్లించాలి కోరారు. అలాగే అపరిశుభ్ర పరిస్థితులలో పనులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి మూడు నెలల కొకసారి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్యపరమైన భద్రత కల్పించాలని సభ్యులు సూచించారు. వసతి గృహాలలో చదువుకుంటున్న ఎస్.సి., ఎస్.టి బాలికలను వైద్య అధికారులు తరచు సందర్శించి ఆరోగ్య సూచనలు, సేవలు అందించాలని కోరారు. అలాగే ఎస్సి, ఎస్టి వర్గాలకు సంబంధించిన భూములు, ఉద్యోగాలు తదితర వ్యక్తిగత అంశాలను అధికారుల దృష్టికి తెచ్చి సత్వర పరిష్కారం అందించాని కోరారు. సభ్యులు సూచించిన అంశాలు డివిజన్ స్థాయిలోనే పరిష్కారించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆర్డిఓ సత్యన్నారాయణ అధికారులను కోరారు. సమావేశంలో డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులకు ఐడెంటికార్డులను అధ్యక్షులు అందజేశారు.

కాకినాడ డిఎస్పి కె.మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ న్యాయ స్థానాలలో పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర విచారణ కొరకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సుమారు 10 కేసులలో ఇటీవల స్టే వెకేషన్ జారీ అయిందని, వాటిపై విచారణ వేగవంతం కానుందని తెలిపారు. శాంతి భద్రతల అంశాలకు సంబంధించి సభ్యులు తెలిపిన అన్ని అంశాలపై ఎప్పటి కప్పుడు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎస్సి, ఎస్టి డిఎస్పిలి. అప్పారావు మాట్లాడుతూ అట్రాసిటి కేసులలో జిఓ 95 లో తెలిపిన సెక్షన్ల సమర్థవంతగా నమోదు చేయడం ద్వారా బాధితులకు మెరుగైన పరిహారం అందించవచ్చునని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ కమిటీ సభ్యులు డా.మోకా పవన్ కుమార్, దోకుబర్ర భద్రం, బండి పీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, గంగవరం త్రినాథ్ దేవ్, డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు సాపే సుధాకర్, బొంగారి బాలభద్రరావు, కాకినాడ నగరపాలక సంస్థ సెక్రటరీ ఏసుబాబు, జిజహెచ్ వైద్యఅధికారి డా.సిహెచ్.పుష్పరావు, తహశీల్దారులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో రైతు సంతోషంగా జీవిస్తున్నాడు

విజయనగరం: రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని, వాటి ఫలితంగా ప్రతి రైతూ సంతోషంగా జీవిస్తున్నాడని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎప్పుడు ఏ కష్టమొచ్చినా అస్సదాతకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని, వారికి అన్ని రకాల సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చామని.. నరకొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని ఉద్ఘాటించారు. రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ అనుబంధ శాఖలు శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి బొత్స ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం సభ నుంచి ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం జిల్లాకు చెందిన 324 మంది రైతులకు రూ.50,14,290 విలువ గల చెక్కును మంత్రి బొత్స, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జడ్పీ ఛైర్మన్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తితో తన కుమారుడైన జగన్ మోహన్ రెడ్డి అయనకు మించి పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు. వైకాపా అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో నూతన అధ్యాయంగా పేర్కొనే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు వెలకట్టలేని సేవలు అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతు పెట్టేవాడిగా ఉండాలే గాని.. చేయి పట్టేవాడిగా ఉండకూడదని వైఎస్సార్ అంటుండే వారని మంత్రి బొత్స గుర్తు చేశారు. తండ్రి మాటలను స్ఫూర్తిగా తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆ దిశగా పరిపాలన అందిస్తున్నారని రైతుల సంక్షేమం కోసం వివిధ పథకాలు అందుబాటులోకి తీసుకొచ్చారని చెప్పారు. ఎరువులు, విత్తనాలకు కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నామని పేర్కొన్నారు. సకాలంలో రైతు భరోసా, ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తూ రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ క్రాపింగ్ విధానం ద్వారా అర్హత కలిగిన ప్రతి రైతుకూ ఆర్థిక పరమైన సాయం అందిస్తున్నామన్నారు.

విజయనగరం జిల్లాకు సంబంధించి వ్యవసాయ రంగంలో ఇక్కడ తీసుకున్న చర్యల వల్ల మంచి ఫలితాలు వచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ధాన్యం, మొక్కజొన్న ఉత్పత్తిలో అసూహ్యమైన పెరుగుదల కనిపించిందని.. రైతులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరాయని అన్నారు. వరుణ దేవుడి దయ వల్ల వర్షాలు కూడా విస్తారంగా కురిసి దిగుబడి పెరుగుదలకు సహకరించాయని హర్షం వ్యక్తం చేశారు. మద్దతు ధర, ఉత్పత్తి సేకరణ విషయంలో ఎప్పటికప్పుడు రైతుకు తోడుగా ఉంటూ అండగా నిలుస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేసి మరిన్ని ఉన్నతమైన సేవలు రైతులకు అందిస్తామని మంత్రి బొత్స పేర్కొన్నారు.

ఇతర రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తున్నాయి...

ఆంధ్రప్రదేశ్‌లో అవలంబించే విధానాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాలు ఏపీ చూస్తున్నాయని మంత్రి బొత్స అన్నారు. దేశానికి ఒక మోడల్ పరిపాలన సాగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన సంస్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయని గుర్తు చేశారు. ఎన్నో పరిశోధన సంస్థలు ఇక్కడ విధానపరమైన అంశాలపై, పరిష్కారంపై అధ్యయనం చేస్తున్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీసీఎంఎస్ ఛైర్మన్, అవనాపు భావన, డీసీసీబీ ప్రెసిడెంట్ చినరాము నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి. రామారావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరవాడలో ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

పరవాడ, (విశాఖ సమాచారం): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం మండల కేంద్రమైన పరవాడ లో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, మహనేత డా? వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి 74 వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరవాడ సంతబయలు వద్ద రాజ్ శేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు , మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , మండల జే సి ఎస్ కన్వినర్ వెన్నెల సన్యాసిరావు, పి.భోనంగి సర్పంచ్ బందారు కల్పన రాజ్ శేఖర్, భరణికం సర్పంచ్ పెదిరెడ్డి పూజ శేఖర్, ఎంపీటీసీ లు సప్ప ప్రభ సన్యాసిరావు, గెద్దం పుప్ప చంద్రరావు, పిఏసిఎస్ డైరెక్టర్ మడక సూరిబాబు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, వైసి పి నాయకులు తెక్క శ్రీనివాసరావు,బొంది అచ్చిబాబు, బొడ్డపు చిన్నా రావు, భాస్కర్, బొండా హరి సురాత తాతారావు,సైల పైడం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞానం

- టెలిఫోన్‌ను ఎవరు కనుగొన్నారు ? - అలెగ్జాండర్ గ్రాహం బెల్
- దాదాసాహెబ్ అవార్డు ఎవరి రంగంలో ఇవ్వబడుతుంది ? - సినిమా
- భూమి యొక్క వాతావరణంలో 29 కి.మీ ఎత్తు వరకు ఎంత శాతం ఉంటుంది ? - 97%
- భారత జాతీయ జెండా పొడవు మరియు వెడల్పు నిష్పత్తి ఎంత ? - 3:2
- స్థానిక ప్రభుత్వంలో అతి తక్కువ యూనిట్ ఏది ? - గ్రామ పంచాయతీ
- ప్రసిద్ధ నృత్య కథాకళి ఏ రాష్ట్రానికి సంబంధించినది ? - కేరళ
- గోల్ గుంబజ్ ఎక్కడ ఉంది ? - బీజాపూర్
- సంవర్ధమాన పట్టికలను ఎవరు కనుగొన్నారు ? - జాన్ నేపియర్
- కామెర్లు ఏ అవయవం దెబ్బతినడం వల్ల వస్తుంది ? - లివర్
- భారతదేశంలో మొదటి అణు విద్యుత్ కేంద్రం ఎక్కడ స్థాపించబడింది ? - తారాపూర్ (మహారాష్ట్ర)
- భారత రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక హక్కులు ప్రస్తావించబడ్డాయి ? - ఆరు
- ఏ ఆర్టికల్/ఆర్టికల్ అత్యవసర సమయంలో కూడా సస్పెండ్ చేయబడదు ? - ఆర్టికల్ 20 మరియు 21
- భారతదేశ మొదటి వైస్రాయ్ ఎవరు ? - లార్డ్ కానింగ్
- భారత రాష్ట్రపతి కావడానికి కనీస వయస్సు ఎంత ? - 35 సంవత్సరాలు
- నీతి ఆయోగ్ ఏ నంస్థ స్థానంలో ఏర్పాటు చేయబడింది ? - ప్రణాళికా సంఘం
- భారతదేశంలో ఎన్ని రకాల రాజ్యాంగం రిట్‌లు ఉన్నాయి ? - 5
- భారత రాజ్యాంగంలో ఎన్ని ప్రాథమిక విధులు పేర్కొనబడ్డాయి ? - పదకొండు
- భారత రాజ్యాంగంలో రాష్ట్రపతిని ఎన్నికల విధానం ఏ దేశం నుండి తీసుకున్నారు ? - ఐర్లాండ్
- భారతదేశ రాష్ట్రపతి ప్రమాణాన్ని ఎవరు నిర్వహిస్తారు ? - భారత ప్రధాన న్యాయమూర్తి
- భారత రాజ్యాంగంలో జాతీయ అత్యవసర పరిస్థితికి సరుపాయం ఏ ఆర్టికల్‌లో ఉంది ? - ఆర్టికల్ 352

పరువునష్టం కేసులో సాక్షికి రూ.5 లక్షల జరిమానా

గీతం విశ్వవిద్యాలయం కీర్తి ప్రతిష్ఠలకు నష్టం కలిగించేలా కథనాలు ప్రచురించినందుకు సాక్షి దినపత్రిక యాజమాన్యం రూ.5 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తూ విశాఖ రెండో అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎస్.శ్రీదేవి ఈ నెల 5న తీర్పు ఇచ్చారు. కేసు నమోదైన తేదీ నుంచి తీర్పు తేదీ వరకూ 12% వడ్డీతో, తీర్పు తేదీ నుంచి చెల్లించేవరకూ 6% వడ్డీతో చెల్లించాలని స్పష్టం చేశారు. ఫిర్యాది తరపు న్యాయవాది టి.వి.ఎస్.కనకరాజు తెలిసిన వివరాలిలా ఉన్నాయి. గీతం విశ్వవిద్యాలయం ప్రాంగణానికి దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జాచేశారని, నాటి గీతం అధ్యక్షులు ఎంవీవీఎస్ మూర్తి ఈ ఆక్రమాలకు పాల్పడ్డారని 2010లో సాక్షి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. అయితే 2005లోనే నిరుపయోగంగా ఉన్న ఏడెకరాల ప్రభుత్వ భూమిని విశ్వవిద్యాలయానికి మార్కెట్ ధరకు ఇవ్వాలని నాటి ముఖ్యమంత్రి దివంగత రాజశేఖరరెడ్డికి, ప్రభుత్వానికి దరఖాస్తు చేశామని, తప్పుడు రాతలతో తమను మానసిక వేదనకు గురిచేశారని ఫిర్యాదుతో ఎంవీవీఎస్ మూర్తి సాక్షి దిన పత్రికకు చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, వి.మురళితో పాటు జగతి పబ్లికేషన్స్‌పై కోర్టులో దావా దాఖలుచేశారు. విశ్వవిద్యాలయ కీర్తిప్రతిష్ఠలకుభంగం కలిగించారని, అందుకు రూ.కోటి పరిహారం చెల్లించాలని కోరారు.

బహిరంగ మార్కెట్ రుణం రూ.27,500 కోట్లకు

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెట్ నుంచి తీసుకున్న రుణం రూ.27,500 కోట్లకు చేరనుంది. ఇప్పటికే రూ.25,500 కోట్లు అప్పు తీసుకున్న ప్రభుత్వం.. ఈ నెల 11న మంగళవారం మరో రూ.2 వేల కోట్ల రుణం సమీకరించనుంది. 18 ఏళ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు, 19 ఏళ్ల కాలపరిమితితో రూ.1,000 కోట్లు అప్పు చేసేందుకు సెక్యూరిటీ బాండ్ల వేలంలో పాల్గొననున్నట్లు ఏపీ ప్రభుత్వం రిజర్వ్ బ్యాంకుకు సమాచారమిచ్చింది. తాజా అప్పులతో కలిపితే ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం 90 రోజుల్లోనే ప్రభుత్వం రూ.27,500 కోట్ల రుణం తీసుకున్నట్లవుతుంది.

విమానంలో ప్రయాణికుడి బాంబు బెదిరింపు

తన వద్ద బాంబు ఉందంటూ.. విమానాన్ని మరో విమానాశ్రయానికి మళ్లించాలంటూ సిబ్బందిని బెదిరించాడు ఒక ప్రయాణికుడు. దీంతో ప్రయాణికులంతా భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటన సీటెల్‌కు బయలుదేరిన అలస్కా ఎయిర్‌లైన్స్ విమానంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బ్రాండన్ ఎల్ స్కాట్ అనే 38 ఏళ్ల వ్యక్తి తన వద్ద బాంబు ఉందంటూ సిబ్బందిని బెదిరించాడు. తన డిమాండ్లను వివరిస్తూ సిబ్బందికి బెదిరింపు నోట్‌ను అందించాడు. "విమానంలో బాంబు ఉంది. నేను తమాషా చేయడం లేదు. నా బ్యాగ్‌లో పేలుడు పదార్థాలు, ఒక డిటోనేటర్ కూడా ఉంది. నేను చెప్పినట్లు చేయకపోతే విమానాన్ని పేల్చేస్తాను. నేను మెక్సికన్ డ్రగ్ కార్టెల్ నుంచి పారిపోయొచ్చాను. నన్ను చంపాడానికి సిటెల్‌లో కొందరు పథకం వేశారు. మర్యాదగా విమానాన్ని మరో విమానాశ్రయానికి మళ్లించండి. మీరు ప్రాణాలతో బయటపడాలంటే ఇది కచ్చితంగా పాటించండి. పైలట్‌ను అప్రమత్తం చేయండి. సమస్యను మీరే పరిష్కరించుకోండి. లేదంటే అందరం చనిపోతాం"అని నోట్‌లో తెలిపాడు.

ఈ సమాచారాన్ని సిబ్బంది కెప్టెన్‌కు అందించారు. వెంటనే అతడు అలస్కా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను అప్రమత్తం చేశాడు. విమానాన్ని స్కానేనకు మళ్లించారు. సమాచారం అందుకున్న పోలీసులు విమానం ల్యాండ్ అయ్యే సమయానికి అక్కడికి చేరుకున్నారు. నిందితుడితో సహా విమానాన్ని తనిఖీ చేయగా.. ఎలాంటి పేలుడు పదార్థాలు లభ్యమవ్వలేదు. దీంతో అతడ్ని అరెస్టు చేశారు. ఈ ఘటనతో విమానాశ్రయాన్ని తాత్కాలికంగా మూసివేశారు. నేరం రుజువైతే అతడికి జైలు శిక్షతో పాటు భారీగా జరిమానా విధించవచ్చని అధికారులు వివరించారు. "విమానంలో ఆరుగురు సిబ్బందితో పాటు 177 మంది ప్రయాణికులు ఉన్నారు. ఆ వ్యక్తి బాంబు ఉందంటూ అందర్ని బెదిరించాడు. ఇప్పుడు మేమంతా సురక్షితంగా ఉన్నాం" అని ఒక ప్రయాణికుడు తెలిపాడు.

రిఫండ్ రూ.లక్ష దాటితే నోటీస్

హైదరాబాద్: సంచలనం సృష్టిస్తున్న రిఫండ్ కుంభకోణంపై ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేస్తోంది. దేశంలో అత్యధికంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే తప్పుడు క్లెయిమ్‌లతో రూ.కోట్ల రిఫండ్ స్వాహా అయినట్లు తేలడంతో.. అలాంటి వారి బాగోతాల్ని రట్టు చేసేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా ఒక్క మదింపు సంవత్సరంలో రూ.లక్ష కంటే ఎక్కువగా రిఫండ్ పొందిన పన్ను చెల్లింపుదారులకు త్వరలో ఈ-మెయిల్ ద్వారా నోటీస్ జారీ చేయనున్నట్లు సమాచారం. రిఫండ్ పొందేందుకు ఐటీ శాఖకు అందజేసిన క్లెయిమ్‌ల్లోని వివరాలకు సంబంధించిన పూర్తి ఆధారాల్ని సమర్పించాలని కోరనుంది. వాటిని విశ్లేషించిన అనంతరం తప్పుడు ఆధారాలున్నట్లు గుర్తిస్తే కఠినచర్యలకు దిగనుంది. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం అంతకంటే తక్కువ రిఫండ్‌లు పొందిన క్లెయిమ్‌ల్లో అనుమానిత లావాదేవీలపై దృష్టి సారించనుంది. ఇలా తప్పుడు క్లెయిమ్‌లు చేసిన పన్ను చెల్లింపుదారులు లక్షల్లోనే ఉంటారని.. అలాగే ఆ తరహాలో కొట్టేసిన రిఫండ్ విలువ రూ.వందల కోట్లలోనే ఉంటుందని అనుమానిస్తోంది.

హైదరాబాద్‌లో పనిచేస్తూ రూ.80 లక్షల వార్షిక వేతనం పొందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. రూ.40 లక్షలను రాజకీయ పార్టీకి విరాళంగా ఇచ్చినట్లు క్లెయిమ్ చేశారు. ఆదాయపన్నుశాఖ దాన్ని లోతుగా ఆరా తీయడంతో అదంతా బోగస్ వ్యవహారమని తేలింది. ఇలాంటి బాగోతాలెన్నో కొద్దిరోజులుగా ఐటీశాఖ విశ్లేషణలో బహిర్గతమవుతున్నాయి. ఇవి టాక్స్ ప్రాక్టీషనర్ల సహకారంతో వ్యవస్థీకృతంగా సాగినట్లు ఐటీశాఖ భావిస్తోంది. ఈక్రమంలోనే అలాంటి ప్రాక్టీషనర్ల ఆక్రమాల్ని వెలికితీయడంపై దృష్టి సారించింది. ఇప్పటికే 9మందిని గుర్తించి వారి లావాదేవీలను జల్లెడ పడుతోంది. పలువురు పన్ను చెల్లింపుదారుల్నీ విచారించడంలో నిమగ్నమైంది.

మత్తులో దూసుకొచ్చి ఉద్యోగిని ఈడ్చుకెళ్లి బాలచందర్‌యాదవ్ వాహనాన్ని ఢీకొడుతున్న కారు

జూబ్లీహిల్స్: జేహెచ్ఎంసీ ఉద్యోగిని బీఎండబ్ల్యూ కారు ఢీకొట్టడంతో గాయపడ్డారు. బంజారాహిల్స్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. జేహెచ్ఎంసీలో వార్డు ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాలచందర్‌యాదవ్ శుక్రవారం తెల్లవారుజామున 4.06 గంటల ప్రాంతంలో రోడ్ నంబరు 1/13లో పారిశుద్ధ్య కార్మికులతో పనిచేయిస్తూ పర్యవేక్షించారు. అనంతరం తన ద్విచక్రవాహనంపై మరో ప్రాంతంలో సిబ్బందిని గమనించేందుకు వెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీకొట్టి దాదాపు వందమీటర్లు లాక్కెళ్లింది. వాహనంతో పాటు బాలచందర్‌యాదవ్ ఒకవక్కన పడిపోయారు. స్థానికులు అక్కడికి చేరుకొని కారును అడ్డగించి ఫోటోలు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వారంతా మద్యం మత్తులో ఉన్నట్లు తెలిపారు. బాలచందర్‌యాదవ్‌ను ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. బంజారాహిల్స్‌కు చెందిన షాహిల్ కారు నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. బీటెక్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. కారులో షాహిల్‌తో పాటు ఇద్దరు యువతులు, మరో ఇద్దరు యువకులు ఉన్నట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

అదానీ కంపెనీకి చెందిన 6వేల కేజీల ఇనుప వంతెన మాయం

ముంబయి: చడీచప్పుడు లేకుండా 90 అడుగుల పొడవైన, 6 వేల కేజీల ఇనుప వంతెన మాయమైంది. నిత్యం బిజీగా ఉండే ముంబయిలోని మలాడ్ ప్రాంతం ఇది కనిపించకుండా పోయింది. అది అదానీ ఎలక్ట్రిసిటీ సంస్థకు చెందిన వంతెన అని, ఈ చోరీ ఘటనకు సంబంధించి నలుగురు వ్యక్తుల్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అదానీ సంస్థకు చెందిన భారీ ఎలక్ట్రిక్ కేబుళ్లను తరలించేందుకు గత ఏడాది జూన్‌లో మలాడ్ ప్రాంతంలోని ఓ కాలువపై ఈ తాత్కాలిక ఇనుప వంతెనను సంస్థ ఏర్పాటు చేసింది. అయితే తర్వాత ఈ ఏప్రిల్‌లో ఆ కాలువపై మరో వంతెన నిర్మించారు. దాంతో ఆ ఇనుప వంతెనను వినియోగించట్లేదు. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం 6 వేల కేజీల బరువున్న ఈ వంతెన ఇటీవల కనిపించకుండా పోయింది. రద్దీ ఉండే ప్రాంతం నుంచి అది మిస్ కావడంతో అంతా ఆశ్చర్యపోయారు. దీనిపై అదానీ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేసిన అధికారులు దొంగతనం జరిగిన తీరును తెలుసుకుని విస్తుపోయారు.

గ్యాస్ కట్టర్లతో వంతెనను ముక్కలుగా చేసి.. ఒక భారీ వాహనంలో దానిని తరలించిట్లు గుర్తించారు. ఈ కేసులో పోలీసులు నలుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. అందులో ఒకరికి ఈ వంతెన ఏర్పాటుతో సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది. నిందితుడు ఈ వంతెన నిర్మాణం కోసం కాంట్రాక్టు పద్ధతిలో అదానీ సంస్థలో పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన ముగ్గురు అతడికి సహకరించారని వెల్లడించారు. ఇంకా దీని వెనక ఎవరైనా ఉన్నారా..? అనేదానిపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఘనంగా వైయస్సార్ జయంతి ఉత్సవాలు

అరకులోయ, (విశాఖ సమాచారమ్): మాజీ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని అరకులోయ శానసభ్యులు శెట్టి పాల్గుణ వైయస్సార్ విగ్రహానికి పూలమాలనువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలఆరాధ్య దైవం, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నదులకు సైతం నడకలు నేర్పి నెలలో చిలిన నేలలను సస్యశ్యామలం చేసిన భగీరథుడు.. చిల్లులు పడిన ఎన్ని గుండెలను పూడ్చి ఆ ఇంటి దీపం ఆరిపోకుండా నిలిపిన ఆరోగ్య శ్రీ ప్రదాత.. చదువంటే అదేదో పెద్దొలకే నేమో అనే భ్రమను పటిలించి ప్రతి ఒక బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికీ విద్యాదానం చేసిన విద్యా ప్రదాత.. ఆకలి, పేదరికం అనే మహమ్మారి ని తన అభివృద్ధి అనే వజ్రాయుధం తో నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను అభివృద్ధి పథం లో నడిపి రైతు, మహిళా, విద్యార్థి, కార్మిక, కర్షక పక్షపాతి అన్ని వర్గాలకు ఏదో విధంగా సహాయ ఫలాలను అందించిన మన దివంగత నేత రాజశేఖరరెడ్డి అని అయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ యుగాన్ని తలపించిన రాజశేఖర్ రెడ్డి పాలన

మంత్రి గుడివాడ అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలన స్వర్ణ యుగంలా సాగిందని, మహానేతగా ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 74 వ జయంతి కార్యక్రమాలు అనకాపల్లి నియోజకవర్గంలో శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక పూడిమడక రోడ్ లోని బైపాస్ జంక్షన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంత్రి అమర్నాథ్, పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి, జడ్పీ వైస్ చైర్మన్లు బీశెట్టి సత్యవతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్ల సూరిబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణించిన వార్త విని రాష్ట్ర వ్యాప్తంగా 800 మంది గుండెలు ఆగిపోయాయి అంటే ప్రజల హృదయాల్లో ఆయన ఎటువంటి చెరగని ముద్రవేశారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వైయస్సార్ జన్మదిన వేడుకలను మన రాష్ట్రంలోనే కాకుండా దేశ విదేశాల్లో కూడా జరుపుకొంటున్నారని అమర్నాథ్ చెప్పారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి అనేక వర్గాల వారికి సహాయ సహకారాలు అందించారని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి పేరు చెప్తే ఆరోగ్యశ్రీ, 108, రైతులకు ఉచిత కరెంటు, పేదలకు పొంక ఇల్లు వంటి అనేక సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని అమర్నాథ్ చెప్పారు. రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల మన్ననలు అందుకుంటున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి సానియగాంధీని ఎదుర్కొని దమ్మున్న నాయకుడిగా గుర్తింపు పొంది 2014లో 51 శాతం ఓట్లతో గెలిచి సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని అమర్నాథ్ పేర్కొన్నారు. సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థ, జగనన్న సురక్ష వంటి కార్యక్రమాలను ప్రవేశపెట్టి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో 2009లో సాధించిన సీట్ల కన్నా ఎక్కువ స్థానాల్లో గెలిపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. 2024 లో అధికారంలో ఉంటూ వైఎస్ఆర్ జయంతిని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని 175 స్థానాల్లో ఎలా పోటీ చేయాలో తెలియక ప్రతిపక్షాలు ఉండే, వైసీపీ 175 స్థానాలను దక్కించుకునే వ్యూహంతో ముందుకు సాగుతోందని అమర్నాథ్ చెప్పారు.

పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాష్ట్ర చరిత్రను తిరగ రాశారని అన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి రాజశేఖర్ రెడ్డి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడమే కాకుండా, ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా నిలిచారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని, అప్పుడే పేదలకు గౌరవం లభిస్తుందని ప్రసాద్ అన్నారు. అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉందని అన్నారు. పాలవరం ప్రాజెక్టును తీసుకువచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికి దక్కిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం విషయంలో రాజశేఖర్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే, జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేశారని, గడిచిన నాలుగేళ్లలో 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలు కొనసాగాలంటే తిరిగి జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా, ప్రజల గుండెల్లో ఉన్నారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు ఉచిత విద్యుత్ను అందించే ఫైలుపై తొలి సంతకం చేసారంటే రైతుల పట్ల ఆయనకున్న గౌరవం ఏమిటో అర్థం అవుతుందని, అందుకే ఆయన జయంతిని రైతు దినోత్సవంగా జరుపుకొంటున్నామని చెప్పారు.

వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతమ్మ, పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

వైస్సార్సీపీ కార్యాలయం,

ఇదిలా ఉండగా అనకాపల్లి వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నేతృత్వంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాయ ఆవరణలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి అమర్నాథ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు రాజశేఖర్ రెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు.

పెరుగు బజార్

అలాగే స్థానిక పెరుగు బజార్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సచివాలయల JCS కన్వీనర్ కొణతాల మురళీకృష్ణ గారు యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో పిన్ లాయిగ రోడ్డ జంక్షన్ లో పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి అందించిన సేవలను ఈ సందర్భంగాపలువురు నాయకులు కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి పాలనను తలపించే విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు, కన్వినర్లు, గృహసారదులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నైవేద్యం!

వివిధ ఫలాల నైవేద్యం ఫలితాలు : కొబ్బరి కాయ (పూర్ణ ఫలం): భగవంతుడికి కొబ్బరి కాయను నైవేద్యం గా సమర్పిస్తే మొదలు పెట్టిన పనులన్నీ త్వరితగతిన సులభంగా విజయవంతం అవుతాయి.

అరటి పండు: భగవంతుడికి అరటిపండు నైవేద్యం గా సమర్పిస్తే సకల కార్యసిద్ధి జరుగుతుంది. అరటిపండు గుజ్జుగా చేసి నైవేద్యం గా సమర్పిస్తే అప్పుల బాధనుండి విముక్తి పొందుతారు. చేజారిన సొమ్ము తిరిగి సకాలంలో చేతికి అందుతుంది. చిన్న అరటిపళ్ల నైవేద్యం గా సమర్పిస్తే మధ్యలో నిలిచిపోయిన పనులు నక్షత్రంగా పూర్తి అవుతాయి.

నేరేడు పండు: శనీశ్వరునికి నేరేడు పండు నైవేద్యం గా పెట్టి ఆ ప్రసాదాన్ని తింటే నెమ్మనొప్పి, నడుమునొప్పి, మోకాళ్ల నొప్పి వంటివి తొలిగిపోయి ఆరోగ్య వంతులు అవుతారు.

ద్రాక్ష పండు: భగవంతుడికి నివేదించిన ద్రాక్ష పండ్లు ముందు చిన్నపిల్లలకు, తరవాత పెద్దలకు పంచినట్లైతే ఎల్లవేళలా సుఖనంతోషాలతో వర్ధిల్లుతారు. రోగాలు నశిస్తాయి. కార్యజయం లభిస్తుంది.

మామిడి పండు: మామిడి పండుని నైవేద్యంగా పెడితే ప్రభుత్వం నుంచి రావలసిన నగదు ఎటువంటి అడ్డంకులు లేకుండా సకాలంలో అందుతుంది. నమ్మి మోసపోయినప్పుడు నైవేద్యం గా పెట్టిన మామిడి పండుని దేవునికి అభిషేకం చేసిన తేనెలో కలిసి నైవేద్యం గా పెట్టి అందరికి పంచి తరువాత తిన్నట్లయితే మోసం చేసిన వారు స్వయంగా మీ నగదును మీకు తిరిగి ఇచ్చేస్తారు.లి

అంజూర పండు: భగవంతుడికి నైవేద్యం పెట్టిన అంజూరపండు ను అందరికి పంచిన తరువాత తిన్నవారికి అనారోగ్య బాధలు అన్ని తొలగి ఆరోగ్య వంతులు అవుతారు.

సపోట పండు: సపోట పండు నైవేద్యంగా సమర్పిస్తే పెళ్లి నిశ్చయ సంభంద విషయాలలో అవాంతరాలు అన్ని తొలగిపోతాయి.

యాపిల్ పండు: భగవంతుడికి యపిల్ పండు ని నైవేద్యంగా పెడితే దారిద్ర్యం తొలగి ధనవంతులు అవుతారు.

కమలా పండు: భగవంతుడికి కమలా పండు నివేదించి నట్లయితే నిలిచిపోయిన పనులు సజావుగా పూర్తి అవుతాయి.

పనసపండు: పనసపండు ని దేవుడికి నైవేద్యంగా పెడితే శత్రు నాశనము, రోగవిముక్తి కలిగి సుఖంగా ఉంటారు.

ఈ చలానా రద్దు చేయాలని ఆటో డ్రైవర్ల నిరసన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆటోలపై ఉన్న పోలీస్ ఈ చలానా రద్దు చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఏఐటీయూసీ) జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ డిమాండ్ చేశారు.

ఆటోలపై ఉన్న పోలీస్ ఈ చలానా రద్దుచేసి డ్రైవర్ బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ శనివారంస్థానిక చిరంజివి బస్ స్టాప్ వద్ద శ్రీ నూకలింక ఆటోసంఘం ఆధ్వర్యంలో డ్రైవర్ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ కోన. లక్ష్మణ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ మీద ఉన్న పోలీస్ ఈ చలానాలను రద్దుచేసి ఆటో డ్రైవర్ కి జీవన ఉపాధి కల్పించాలని ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కార్టు వ్యాన్ లు లారీలు టాక్స్ లు పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 31 రద్దు చేసి రవాణా రంగాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

సంఘం జిల్లా కో. కన్వినర్ కోరిబిల్లి. జగదీష్ మాట్లాడుతూ పెంచిన విద్యుత్తు చార్జీలు వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించి డ్రైవర్లకు బ్రతుకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనకాపల్లి ఆటోలకి పార్కింగ్ స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు

ఈ ధర్నాలో స్టాండ్ అధ్యక్షులు అన్నం. రమణ,ఆటో కార్మికులు పి. నాగ సత్యం, భూపతి, నూరిబాబు, కొండబాబు, పత్రిబాబు, క్రిను, టి. రాజు, గోవింద, అప్పలనత్యం పాల్గొన్నారు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు



నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 1వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్క రికి రాజకీయాలకు అతీతంగా, అవినీతి రహితంగా నేరుగా లబ్ధిదారుల అకౌంట్‌లోకి నగదు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందుతున్న లబ్ధిదారులంతా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏక శివ, 1వ వార్డు ఇన్‌చార్జ్ నల్లబెల్లి రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు పిరమానిని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, శిరసపల్లి నాని, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా, మహిళ విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు గణమ్మ, వైసిపి నాయకులు యాదగిరి శేషు, మున్సిపల్ కమిషనర్ కనకారావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ లో భూములు ఇచ్చిన వారికి నెల రోజుల్లో రిజిస్ట్రేషన్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మామిడిపాలెం గ్రామంలో కాలనీల కోసం భూములు ఇచ్చిన వారికి దానికి బదులుగా ఇచ్చిన స్థలాల రిజిస్ట్రేషన్ నెల రోజుల్లో చేస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి మండలం మామిడి పాలెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానంలో భాగంగా మామిడిపాలెం-మాకవరం ప్రధాన రహదారిని నిర్మించామని చెప్పారు.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఇందులో భాగంగానే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు.మామిడి పాలెం గ్రామంలో వెయ్యి ఇళ్లు ఉండగా ఇందులో 1539 మంది వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని, ఇందులో 1350 మంది రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఆధార్ కార్డులలో మార్పులు చేర్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారని అమర్నాథ్ చెప్పారు. పీటలో 350 పట్టాలకిట్లను ఈరోజే జారీ చేస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలంటే సర్వేస్ ఛార్జ్ వసూలు చేసే వారిని, కనీసం వారం రోజుల నుంచి నెల రోజులు పాటు కార్యాల కార్యాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ఆయన అన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారుల ఇంటింటికి వచ్చివారికి కావలసిన ధృవీకరణ పత్రాలను అందజేసే అవకాశం కల్పించారని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా15000 సచివాలయాల పరిధిలో, ఇటీవల కాలంలో 15 వేల క్యాంపులు నిర్వహించి పలు ప్రజా సమస్యలను పరిష్కరించామని తమన్నా తెలియజేశారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు నాడు నేడు కింద పాఠశాలల అభివృద్ధి, వెల్నెస్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిఅవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలను చిన్న చిన్న పట్టణాలుగా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ గ్రామంలో త్వరలోనే ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంపీపీ గొర్లి సూరిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను గత ప్రభుత్వాలు గాలికి వదిలేస్తే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారులను ఇంటింటికి పంపి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుని పిలైనంత త్వరగా పరిష్కరిస్తున్నారని చెప్పారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత... వైఎస్సార్

విజయనగరం: పేదల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు, ఇతర నేతలతో కలిసి ఆయన శనివారం జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. సి.ఎం.ఆర్. జంక్షన్లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాల గురించి మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్ పాలన మాదిరిగానే పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ప్రభుత్వం కూడా తీవ్ర కృషి చేస్తోందని గుర్తు చేశారు. రాజశేఖర రెడ్డిది మాట తప్పని.. మడం తిప్పని నైజం అని కీతాబిచ్చారు. ఆయన పాలన భావితరాల వారికి ఆదర్శం అని పేర్కొన్నారు. ఎప్పటికీ మరువ లేని.. మరెవ్వరు చేయలేని మంచి ప్రజలకు చేశారని గుర్తు చేశారు. తండ్రికి తగ్గ తనయుడిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన సాగిస్తున్నారని కీతాబిచ్చారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. స్వర్గీయ వైఎస్ఆర్ జయంతి రోజున ఇటు నగరంలో.. ఆటు రాష్ట్రంలో మంచి పనులు చేపట్టామని రైతు దినోత్సవాన్ని. నగరంలో చేపట్టిన శంకుస్థాపన మాసోత్సవాలను ఉద్దేశించి మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, స్థానిక నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ఘనంగా డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ మరియు స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మరపురాని మహా నేత స్వర్గీయ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డిని కొనియాడారు.రాజశేఖర్ రెడ్డి సుబిక్ష పాలన స్వర్ణ యుగాన్ని తలపించినదని ఆయన ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ ,ఇందిరమ్మ ఇల్లులు, రైతులకు ఉచిత విద్యుత్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ తో పాటు అనేక సంక్షమ పదకాలు ప్రవేశపెట్టి తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అదే స్ఫూర్తిలో ఆయన తనయుడు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి గారు నేడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందరి అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకెపిపిఏఆర్ చైర్మన్ చొక్కాకుల లక్ష్మీ & వెంకటరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర రావు,స్థాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్,కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, అళ్ళ లీలావతి & శ్రీనివాసరావు,పెద్దిరెడ్డి ఉషారి,కంటిపాము కామేశ్వరి,వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, కె.వి.యస్ శాకళ,కే-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు,జ. వి.రమణి,బులుసు జగదీశ్,వార్డ అధ్యక్షులు పైడి రమణ,పీలా వెంకటలక్ష్మీ జువైర్, కె.పి. రత్నాకర్, పి.సునీత దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక్టర్లు నూకరాజు,పాండవ శ్రీను,పైడి శ్రీను,రయుడు శ్రీను,దిడ్డి రమేష్, ప్రసాద్, మధు, ఆప్రాజ్, వెంకటలక్ష్మి,ప్రసన్న రెడ్డి, ఐ.రవికుమార్, సీనియర్ నాయకులు, మహిళలు అనుబంధ సంఘాల అధ్యక్షులు%డ% సభ్యులు, సచివాలయం కన్వినర్లు,గృహ సారథులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మన పార్లమెంట్ పుస్తకావిష్కరణ

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రతిష్టాత్మకమైన భారత పార్లమెంట్ విశేషాలపైన, లోక్‌సభ, రాజ్యసభల గురించి ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలపైన తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు, ప్రముఖ రచయిత సముద్రాల గురుప్రసాద్ రాసిన మన పార్లమెంట్ అనే పుస్తకాన్ని శనివారం ఉదయం రాష్ట్ర విద్యాశాఖామాత్యులు బొత్స సత్యనారాయణ ఆయన నివాసంలో ఆవిష్కరించారు. 1921లో అప్పటి పార్లమెంట్ శంకుస్థాపన నుండి 2023 మే 28వ తేదీన ప్రస్తుత పార్లమెంట్ ఆవిర్భావం వరకు గల అనేక విశేషాలతో పుస్తకం బాగుందని మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బూర జగ్గారావు, రచయిత గురుప్రసాద్ పాల్గొన్నారు.

చలమలశెట్టి సునీల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెఎన్‌టియుకె ప్రాంగణంలోజాబ్ మేళా

కాకినాడ, (విశాఖ సమాచారమ్): చలమలశెట్టి సునీల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెఎన్‌టియుకె ప్రాంగణంలోని డా.బిఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ నందు శుక్రవారం మరియు శనివారం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా శుక్రవారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాబ్ మేళాను ప్రారంభించారు. ఐఐపికిటి డైరెక్టర్ ప్రొ.జి.యేసురత్నం, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎం.హెచ్.ఎం.కృష్ణప్రసాద్, యుసిఇకె ట్రెనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఏ.కిరుణల పర్యవేక్షణలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు మాట్లాడుతూ 70 ప్రతిష్టాత్మకమైన కంపెనీలకు సంబంధించి 3వేల మందికి పైబడి ఉద్యోగావకాశాల కొరకు నిర్వహించబడుతున్న ఈ మెగా జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగపర్చుకోవల్సిందిగా కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారుగా 13వేల మంది అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ఉద్యోగావకాశం కలుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువత ఉద్యోగ జీవితం ఆరంభానికి ఇటువంటి జాబ్ మేళాలు చక్కని వేదికలుగా నిలుస్తాయని, పిటిని యువత సద్వినియోగపర్చుకుని ఉన్నతమైన ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

చలమలశెట్టి సునీల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా చలమలశెట్టి సునీల్ చేపడుతున్న సామాజిక, సేవా కార్యక్రమాలు అభినందనీయమని, జెఎన్‌టియుకె వేదికగా కాకినాడ జిల్లాలోని నిరుద్యోగ యువతకు జాబ్ మేళా ద్వారా 3వేల మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పించడం ముదావహమన్నారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, ఓఎస్‌డి ప్రొ.డి.కోదేశ్వరరావు, డిఏఏ ప్రొ.కెవిఎస్‌జ.మురళీకృష్ణ, ఆర్&డి డైరెక్టర్ ప్రొ.ఎ.రవీంద్ర, చీఫ్ ఇంజనీర్ ప్రొ.ఎ.శ్రీనివాసులు, ఫ్యాకల్టి డెవలప్‌మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఏ.సుబ్బారావు, ఎస్ఎంఎస్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, యూనివర్సిటి స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జ.శ్యామకుమార్, చలమలశెట్టి సునీల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ రెడ్డం దుర్గాప్రసాద్, ట్రస్ట్ ప్రతినిధులు, అధ్యాపకులు, హెచ్ఆర్ మేనేజర్‌లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ నాలుగేళ్లలో విజయనగరం రూపు రేఖలు మారిపోయాయి

విజయనగరం: వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత... ఈ నాలుగేళ్ల పాలనలో విజయనగరం జిల్లా కేంద్రం రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. గతంలో ఎవరూ చేయలేనన్ని పనులు చేపట్టి నగరానికి నూతన శోభ తీసుకొచ్చామని గుర్తు చేశారు. అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి స్థాయి పట్టణీకరణకు అనేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులు, అధికారులు ప్రశంసనీయ పాత్ర పోషించారని కీతాబిచ్చారు.

రూ.10.15 కోట్ల అంచనాతో నగరంలో చేపట్టబోయే 116 పనులకు సంబంధించిన మాసోత్సవ శంకుస్థాపన కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఎం.ఆర్. కూడలి వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి బొత్స సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, కార్పొరేషన్ పాలక వర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. నగరంలో గత నాలుగేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరించారు. తాజాగా రూ.10.15 కోట్లతో నగరంలో 116 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని.. నిరంతర ప్రక్రియ విధానంలో నెల రోజుల పాటు సంబంధిత పనులు జరుగుతాయని పేర్కొన్నారు. నగరంలో ఉన్న ప్రధాన రహదారులు, వీధుల్లో ఉన్న రోడ్లు విస్తరిస్తామని చెప్పారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతిపాదించిన పనులు తొమ్మిది ఉన్నాయని వాటికి రూ.29.25 లక్షలు కేటాయించామని మంత్రి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.58 లక్షలు వెచ్చించి రెండు పనులు చేపడుతున్నామని వివరించారు. అలాగే భవన అభివృద్ధికి సంబంధించి రూ.4.21 కోట్లతో 50 పనులు చేయనున్నామని పేర్కొన్నారు. సాధారణ నిధులు రూ.5.06 కోట్లతో మరొక 55 పనులు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామని మంత్రి బొత్స సత్యనారాయణ వివరించారు. ఇప్పటి వరకు జరిగిన పనులకు.. ఇవి తోడైతే విజయనగరం రూపు రేఖలు మరింత మారిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఆశోక్ గజపతి రాజుని ఉద్దేశించి పరోక్షంగా పలు విమర్శలు చేశారు. నిజం తెలుసుకొని మాట్లాడాలని.. హుందాతనం పాటించాలని హితవు పలికారు.

కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎమ్మెల్సీలు సురేష్ బాబు, రఘురాజు, నగర మేయర్ విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, కమిషనర్ శ్రీరాములు నాయుడు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మా ఇంటి అందం

అలిగొచ్చి వెన్నెల అరుగు మీద ఆటలు
మదిలో నవ్వులని పూయించాయి..
దివి మీద రంగురంగుల వలస పక్షులు
తప్పటడుగులు వేసాయి.
కొమ్మ చాటున కోకిల పాటలు
గులాబీ పెదాల నుండి జారాయి.
పురివిప్పి అందమైన నెమలులు
గజ్జ కట్టి అడుగులు వేసాయి.
దంతె పరిమళ పూలు
బోసినవ్వులు నవ్వాయి.
మా ఇంట సహస్ర సంతోషాలు
కొత్త అందాన్ని తెచ్చాయి.
మా ఇంట సహస్ర సంతోషాలు..
కొత్త వెలుగులనిచ్చాయి.

పెద్దింటి శ్రావ్య, శృంగవరపుకోట

పాక్ మహిళకు ఆకర్షితుడై.. క్షిపణి రహస్యాలు చెప్పిన డీఆర్‌డీవో శాస్త్రవేత్త

పుణె: భారత రక్షణ రంగానికి చెందిన అత్యంత రహస్యమైన క్షిపణి సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేస్తున్నాడనే ఆరోపణలపై డీఆర్‌డీవో శాస్త్రవేత్త ప్రదీప్ కురుల్కర్ ఇటీవల అరెస్టయ్యారు. ఈ కేసులో తాజాగా మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఇందులో నంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాక్ నిఘా ఏజెంట్ వలపు వలలో పడిన ఆయన.. ఆమెకు అత్యంత రహస్య విషయాలు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఛార్జ్‌షీట్‌లో ఉన్న వివరాల ప్రకారం..

ప్రదీప్ కురుల్కర్.. మహారాష్ట్రలోని పుణెలో గల రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ల్యాబ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు గతేడాది 'జారా దాస్‌గుప్తా' పేరుతో ఓ మహిళ పరిచయమైంది. తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని యూకేలో పనిచేస్తున్నానని చెప్పింది. ఆ తర్వాత ఆయనకు అశ్లీల వీడియోలు, మెసేజ్‌లు పంపి ప్రదీప్‌తో స్నేహం పెంచుకుంది. వీరిద్దరూ వాట్సాప్‌లో వాయిస్, వీడియో కాల్స్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు ఆకర్షితుడైన ప్రదీప్.. భారత క్షిపణి వ్యవస్థకు చెందిన అత్యంత రహస్య సమాచారం, రక్షణ రంగ ప్రాజెక్టుల గురించి సమాచారం ఇచ్చినట్లు పోలీసులు వెల్లడించారు.

డ్రోన్లు, క్షిపణులు, బ్రహ్మోస్, అగ్ని మిస్సైల్ లాంచర్లు, యూసీవీ, మిలిటరీ ట్రైనింగ్ సిస్టమ్ వంటి పలు రక్షణ రంగ ప్రాజెక్టుల గురించి వీరిద్దరూ చాటింగ్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి తన వ్యక్తిగత ఫోన్లో ఉన్న సమాచారాన్ని ప్రదీప్ ఆమెకు పంపినట్లు తెలిసింది. 2022 జూన్ నుంచి డిసెంబరు మధ్య వీరిద్దరూ చాటింగ్ చేసుకున్నట్లు ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. ఆయన కార్యకలాపాలపై అనుమానం రావడంతో డీఆర్‌డీఓ అంతర్గత దర్యాప్తు చేపట్టింది. ఈ విషయం తెలియగానే ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రదీప్.. జారా నంబరును బ్లాక్ చేసినట్లు తెలిసింది.

అధికారిక షెడ్యూళ్లు, లొకేషన్లకు సంబంధించిన కీలక సమాచారాన్ని ఎప్పటికీనూ పంచుకోవద్దని తెలిసినా ప్రదీప్.. ఆ విషయాలను జారాతో చెప్పినట్లు ఏటీఎస్ అధికారులు దర్యాప్తులో గుర్తించారు. ఐపీ అడ్రసు ద్వారా ఆమె నంబరును ట్రేస్ చేయగా.. పాకిస్థాన్ నుంచి చాట్ చేసినట్లు తెలిసింది. ఆమె పాక్ నిఘా సంస్థకు చెందిన ఏజెంట్‌గా గుర్తించిన అధికారులు.. ఈ ఏడాది మే 3వ తేదీన ప్రదీప్‌ను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

సాంప్రదాయ బొకేలకు ఫిదా అయిన కలక్టర్

పాడేరు, (విశాఖ సమాచారం): సాంప్రదాయ బోకేలను అందుకున్న జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్ బోకేలను చూసి ఆనంద పారవశమయ్యారు. శనివారం రైతు దినోత్సవం పురస్కరించుకొని స్థానిక కాఫీ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్ ను వేదిక మీదకు ఆహ్వానించిన సందర్భంలో కమ్యూనిటి బేస్డ్ టెచర్ ఫార్మింగ్ సభ్యులు అందించిన ప్రకృతినిద్దమైన ఫల పుష్పాలతో తయారు చేసిన బోకేలను అందజేశారు. వాటిని పరిశీలించిన కలక్టర్ ఫిదా అయ్యారు. వాటి గూర్చి శానసనభ్యురాలు భాగ్యలక్ష్మితో, తయారీదారులైన నేచుర్ ఫార్మింగ్ సభ్యులతో కాసేపు ముచ్చటించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. శానస సభ్యురాలు వాటి గురించి వివరిస్తూ నిజానికి ఒకటి సైనాపిల్ పండును బోకే మాదిరి ఆకులతో అలంకరించారని, రెండోది పసుపు పువ్వును బోకే మాదిరి ఆకులతో అలంకరించారని, వాటిని వెదురు బొంగులో ఉంచి అందజేశారని వివరించారు. దానికి ముచ్చట పడిన కలక్టర్ బోకేలను ఆ విధంగా అందజేసిన ఎం. జానకమ్మ, ఎం. కల్యాణం లను అభినందించారు.

అవగాహన, ఆసక్తి తో వ్యవసాయాభివృద్ధి

పాడేరు, (విశాఖ సమాచారం): కరువు ప్రాంతాలలో వర్షా భావ పరిస్థితులలో పంట నష్టపోవడం జరుగుతుండని, అలాంటప్పుడు డా.వై.ఎస్.ఆర్ ఉచిత పంట బీమా ద్వారా రైతు పంటకు భీమా కల్పించి, పంటకు నష్ట పరిహారం చెల్లించడం జరుగుతున్నదని, ఇది ముఖ్యమంత్రికి రైతులపై ఉన్న అభిమానానికి నిదర్శనమని జిల్లా కలక్టర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కాఫీ హౌస్ లో జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న కలక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయం మరింత అభివృద్ధి చెందాలని, అది రైతుల అవగాహన, ఆసక్తి వల్లనే సాధ్యమని అభిప్రాయం వ్యక్త పరిచారు. జిల్లాలో కాఫీ, మిరియాలు, పసుపు, రాజ్మా ప్రధాన పంటలని, మిగిలిన పంటలపై రైతులు ఆసక్తి పెంపొందించుకొని అవగాహనతో పంటలు పండించాలని సూచించారు. మార్కెటింగ్ పై అవగాహనా కలిగి ఉండాలన్నారు. మధ్య దళారీలు లేకుండా రైతు ఉత్పత్తి సంభాలు ఏర్పాటు చేసుకోవటం ద్వారా మంచి ధరకు పంటలను అమ్ముకోవచ్చన్నారు. జిల్లాలో సుమారు మూడు లక్షల ఎకరాలలో పంటలు పండిస్తుండగా, 1.46 లక్షల ఎకరాలకు రైతు భరోశా అందిస్తున్నామన్నారు. గత ఏడాది 2.75 లక్షల ఎకరాలకు ఇ-క్రాప్ చేయటం జరిగిందని మిగిలిన 25 వేల ఎకరాలకు కూడా ఈ ఏడాది ఇ-క్రాప్ చేయాలని సూచించారు. అవసరమైన చెక్ డ్యాములు నిర్మాణానికి ప్రతిపాదిస్తే మంజూరు చేస్తామని కలక్టర్ వెల్లడించారు. డా. వై.ఎస్. ఆర్ ఉచిత పంట బీమా క్రింద జిల్లా లోని 1,623 మంది రైతులకు రూ.2,50,97,036 ముఖ్యమంత్రి డి బి టి పద్ధతి ద్వారా రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 4,802 మంది రైతులకు రూ. 6.97 కోట్లు లబ్ధి చేకూరిందని వివరించారు.

రైతు బాంధవుడు దివంగత నేత డా. వై.ఎస్.ఆర్

దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్. రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడని, అదే బాటలో తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారని స్థానిక పాడేరు శాసన సభ్యురాలు కె. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వై ఎస్ ఆర్ జన్మ దిబ్బాన్ని రైతు దినోత్సవంగా జరుపుకోవటం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారని, వ్యవసాయ యాంత్రీకరణను ప్రోత్సహిస్తున్నారని, విత్తనాలు, ఎరువులు రాయితీ పై అందిస్తున్నారని వివరించారు. సచివాలయ వ్యవస్థ ద్వారా రైతు భారోష కేంద్రాలు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులను నియమించి రైతుకు అన్ని విధాల అండగా ఉన్నారని వివరించారు. రైతులందరూ తప్పనిసరిగా ఇ-క్రాప్ చేయించుకోవాలని, తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీలు పొందాలని సూచించారు. వై ఎస్సార్ హయాంలో ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూప కల్పన చేసారని గుర్తు చేసిన ఎంఎల్ఏ జిల్లాలో అవసరమైన చెక్ డ్యాములు నిర్మించాలని కోరారు.

ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలక్టర్, ఎంఎల్ఏ, ఇతర అతిథులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మ దినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. అనంతరం పంట నష్ట పరిహారం చెక్కును లబ్ధి దారులకు అందజేశారు. అదేవిధంగా అవరణలో ఏర్పాటు చేసిన వ్యవసాయ స్టాల్లను వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను సందర్శించారు.

ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ సరస్వతి, ఎంపిటిసి విజయలక్ష్మి, సర్పంచ్, ఎక్ జెంపిపి మంగన్నదొర, జిల్లా వ్యవసాయాధికారి బివిఎస్ఎన్ నందు, జిల్లా ఉద్యాన అధికారి రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో సిసోడియా, ఇతరుల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా, ఆయన భార్య, మరికొందరు నిందితులకు చెందిన రూ.52 కోట్లకు పైగా ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద మనీష్ సిసోడియా, ఆయన భార్య సీమా సిసోడియాకు చెందిన రెండు ఆస్తులు, మరో నిందితుడు రాజేష్ జోషి (క్యాలియట్ ప్రొడక్షన్స్ డైరెక్టర్), గౌతమ్ మల్హోత్రాకు చెందిన ఇతర స్థిరాస్తులను అటాచ్ చేయాలని తాత్కాలిక ఉత్తర్వు జారీ చేసింది.

ఈ అటాచ్‌మెంట్‌లో రూ. 11.49 లక్షల విలువైన మనీష్ సిసోడియా బ్యాంక్ బ్యాలెన్సులు, ప్రిండ్‌కో సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రూ. 16.45 కోట్లు) సహా రూ. 44.29 కోట్ల విలువైన చరాస్తులు కూడా ఉన్నాయి. మొత్తం అటాచ్‌మెంట్ విలువ రూ.52.24 కోట్లు అని ఈడీ తెలిపింది. ఈ కేసులో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాను మార్చిలో ఈడీ అరెస్ట్ చేయగా, ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. బెయిల్ కోరుతూ గత గురువారం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం వ్యాపారులకు లైసెన్సులు మంజూరు చేసేందుకు 2021-22లో ఢిల్లీ ప్రభుత్వం ఎక్సైజ్ పాలసీని రూపొందించిందని ఈడీ, సీబీఐ ఆరోపించాయి. దీనిని ఆప్ పార్టీ తీవ్రంగా ఖండించింది.

ఘనంగా వైఎస్సార్ 74 వ జయంతి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): శనివారం స్వర్గీయ, దివంగత ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 74 వ జయంతి వేడుకలు విశాఖపట్నం జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.

విశాఖపట్నం జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు మన్యాల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 29 వ వార్డ జిల్లా పరిషత్ ఏరియా లో సెయింట్ జోసెఫ్ ఓల్డేజ్ హోమ్ లో వృద్ధులకు రొట్టెలు, పండ్లు, ఫలహారాలు పంపిణి కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా బొల్లవరపు జాన్ వెస్లే గారు మరియు జోనల్ ఇంచార్జి తుల్లి చంద్రశేఖర్ విచ్చేసి వృద్ధులకు పళ్ళు, ఫలహారాలు పంపిణి చేసారు...

ఈ సందర్భంగా డా జాన్ వెస్లే గారు మాట్లాడుతూ స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు జయంతి సందర్భంగా ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా సేవా కార్యక్రమాలు చేపడుతున్న మన్యాల శ్రీనివాస్ ని అభినందించారు, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సంక్షేమమే ద్యేయం గా పని చేసి ఫీజు రియింబర్స్మెంట్ ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్య ని అందించినటువంటి గొప్ప నాయకుడు అని అంతే కాకుండ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద ప్రజలందరికీ కార్పొరేట్ వైద్యం మరియు 108 ద్వారా మారుమూల ప్రాంతాల నుండి సుంభతరంగా హాస్పిటల్ కు చేర్చే విధంగా ఆయన చేసిన సంస్కరణలు చరిత్ర లో నిలిచిపోతాయని అంతటి మహా నాయకుడు మన మధ్య లేకపోవడం చాలా బాధకరం అని అన్నారు...

ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, మహానేత,దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు అంతటి మహానాయకుడు కాబట్టే చనిపోయినప్పటికి ఇప్పటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని... విద్యా,వైద్యం, వ్యవసాయం, ఒకటి అని కాదు ప్రతి రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాజకీయంగా తనదైన ముద్రని వేసుకున్నారని ఈరోజు స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు కలలు గన్న స్వరాజ్యం ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి గారి సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ లో రామరాజ్యం వచ్చినందని అంతటి మహా నాయకుడి అడుగుజాడల్లో నడవడమే ఆయనకి మనం అర్పించే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమం లో 33 అధ్యక్షులు రంది గోపి,జిల్లా మహిళ్ బాబు ఫాన్స్ ప్రెసిడెంట్ బి సి హెచ్ అప్పారావు,33వ వార్డు బీసీ నాయకులు కనిశి బ్రహ్మం, పిల్లి శివ, కొలమంచిలి శ్రీను,41 వ వార్డ మామిడి మోహన్,28వ వార్డు భవాని శంకర్,36వ వార్డు ప్రధాన శత్రువు,కలెక్టర్ ఆఫీస్ ఆటో స్టాండ్ సభ్యులు జెరాక్స్ రమణ, దుక్క ప్రసాద్, ఊటగెడ్డ శ్రీ కృష్ణ సేవా సంఘం యూత్ సభ్యులు పీతల చిన్న, కోన బాబురావు, పీతల బుల్లి, నాగభూషణం, అంగదిబిల్లి యూత్ దుక్క జీవన్, పీతల వినయ్, రాజు, రామాకోగేపేట యూత్ ద్రావిడ్, కాకర రాజేష్, పీతల శ్రీను,కోన వీరుబాబు ,29 వ వార్డు సీనియర్ బీసీ నాయకులు బొండాడ వెంకటరావు, కిలాని వెంకటేష్, గండి అప్పలరాజు, అంగటి సురేష్, %ంబతీ% మూర్తి, దొప్ప సోదర, రామిశెట్టి కిరణ్, బోర, అప్పలనెత్తి,వాకాడ రాజు, పద్మాది శివ, ఇల్లపు శ్రీను, మజ్జి అప్పలరాజు, మాణిక్యం శ్రీను,%ుశ్ మహేష్, సెలూన్ రవి,రాకేష్, శేఖర్, రాము, సాయి సంతోష్, కొండబాబు, ఉమా మహేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జోన్ 3 రెవెన్యూ అధికారి వైవి శివకుమార్ జాయింట్ సెక్రటరిగా ఎంపిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ మినిస్టీరియల్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ జెమ్స్‌నూతన బాడీ ఎన్నిక శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జీవీఎంసీ జోన్ 3 విభాగపు రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్నటువంటి వై.వి శివకుమార్ ని జాయింట్ సెక్రెటరీగా నియమిత్తులయ్యారు. ఈ సందర్భంగా జోన్3 రెవెన్యూ అధికారి మరియు జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వై.వి. శివకుమార్ మాట్లాడుతూ జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినటువంటి నూతన కార్యవర్గంలో చోటు దక్కిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అలాగే నన్ను కూడా జాయింట్ సెక్రెటరీగా ఎంపిక చేయడం అనందదాయకమని అన్నారు. నాకు ఈ బాధ్యత అప్పగించడం తో నాకు మరింత బాధ్యత చేకురిందని అన్నారు. జోన్ 3 ,రెవెన్యూ అధికారిగా, విధులు నిర్వహిస్తూ, విశాఖ నగర పాలక కమిషనర్, మరియు నాపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సకాలంలో పన్నులు చెల్లించేలా.. నా పై అధికారితో పాటు నా కిందిస్థాయి అధికారులతో చాకచక్యంగా రూప కల్పన చేసుకుని, బకాయి దారుల నుండి సకాలంలోనిలో పన్ను బకాయిలను, వాణిజ్య, వ్యాపార సముదాయాల నుండి జీవీఎంసీ ఆదాయాన్ని చేకూర్చడంలో కృషి చేస్తానని అలాగే గ్రేటర్ ఎంప్లాయిస్ ఏసోసెన్ , జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ఆదేశాల మేరకు నన్ను జాయింట్ సెక్రెటరీగా నియమించినందుకుగాను సాయశక్తుల కృషి చేస్తానని హామీఇచ్చారు.

ఫిష్ ఆంధ్రా ద్వారా స్వచ్ఛమైన చేపలు విక్రయం ఒక శుభపరిణామం

శ్రీకాకుళం, (విశాఖ సమాచారం): ఫిష్ ఆంధ్రా ద్వారా స్వచ్ఛమైన చేపలు విక్రయం ఒక శుభపరిణామం అని రాష్ట్ర మత్స్యశాఖ మాత్యులు డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శనివారం శ్రీకాకుళం నగరంలో కుశాలపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా హబ్ ను రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు తో కలిసి ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 10వేల నుండి 14వేల ఔట్ లెట్స్ ఫిష్ ఆంధ్రా పథకం ద్వారా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. ఇంతవరకు నాలుగువేల ఔట్ లెట్స్ ఏర్పాటు చేశామన్నారు. పేద మధ్యతరగతి మహిళలకు, యువ తకు ఎంటర్ ప్రెజర్స్ గా తయారుచేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. మత్స్యశాఖలో విప్లవా త్మక సంస్కరణలు చోటుచేసు కున్నాయని, మత్స్యసంపద గణనీయంగా పెరగటానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన వాతావరణం లో చేపల అమ్మకాలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అని, దీని సాధనకు పరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తూ అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాటకర్,జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది,మత్స్య కార సంఘాల నాయకులు , మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి భవనాలను ప్రారంభించిన డిప్యూటీ సిఎం, కలెక్టర్

మాడుగుల, (విశాఖ సమాచారం): మండలం లోని పలు గ్రామాలలో నిర్మించిన అభివృద్ధి భవనాలు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రారంభించారు.

మండలంలోని ముసిడిపల్లి గ్రామంలో రి?40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన సచివాలయ భవనాన్ని, కాశీపురం గ్రామంలో రి?20.80 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రం, రి?20.80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ((గ్రామీణ ఆసుపత్రి) భవనాన్ని తెనుగుపుడి గ్రామం లో నూతన గ్రామ సచివాలయ భవనం,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ((గ్రామీణ ఆసుపత్రి) భవనాలు ప్రారంభించారు. ఆనుపత్రి లో అందిస్తున్న ఆరోగ్య సేవలపై, అందుబాటులో ఉంచవలసిన మందులపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. అభివృద్ధి భవనాలు ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని గ్రామస్తులతో మంత్రి వెల్లడించారు. అనంతరం దివంగత నేత రాష్ట్ర వైఎస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన తదుపరి వారి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళ విభాగం అధ్యక్షురాలు అనురాధ, నాలుగు మండలాల నాయకులు ప్రజా ప్రతినిధులు, మండల గ్రామ స్థాయి అధికారులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నర్సీపట్నంలో ఘనంగా వైయస్సార్ జయంతి

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): దివంగత నేత డాక్టర్ వైయస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ నర్సీపట్నం తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా గల వైయస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు రాజశేఖరరెడ్డి సుమారు 1475కిలో మీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం, పావలావడ్డీ రుణాలు, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, 108 వంటి ఎన్నో కార్యక్రమాలు చేశారన్నారు. తండ్రి తగ్గ తనయుడిగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ, 1వ వార్డు ఇన్‌చార్జ్ నల్లబెల్లి రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి వినయబాబు, శరపల్లి నాని, కోఆప్షన్ మెంబర్ షేక్ రోజా, మహిళ విభాగం మున్సిపాలిటీ అధ్యక్షురాలు గణమ్మ, వైసిపి నాయకులు యాదగిరి శేషు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పైడితల్లి ఆలయ అభివృద్ధి పనులు మొదలు పెట్టండి

విజయనగరం: ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీశ్రీ పైడితల్లి ఆలయ అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా మొదలు పెట్టాలని, సంబంధిత సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆలయ ఈఓను ఆదేశించారు. ప్రస్తుత ఆలయానికి ఇరువైపులా ఉన్న భవనాలను త్వరగా తొలగించాలని సూచించారు. ఆర్థిక లావాదేవీలు ఇంకా ఏమైనా ఉంటే పూర్తి చేసేయాలని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఇరువైపులా భవనాలు కలిగిన వ్యక్తులతో మంత్రి మాట్లాడారు. అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు.

పరికొత్త వాతావరణంలో మళ్ళీ పవ్వే సిరిమానోత్సవం

మరొక వారం రోజుల్లో భవనాల తొలగింపు పనులు చేపడతామని, ఆ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని మంత్రి బొత్స చెప్పారు. మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు బదులుగా వచ్చే ఏడాది సిరిమాను ఉత్సవ సమయానికి అభివృద్ధి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సరికొత్త ఆహ్లాదకర వాతావరణంలో.. నూతన ప్రాంగణంలో వచ్చే ఏడాది పండగ జరుపుకుందామని మంత్రి పేర్కొన్నారు. ఆయన వెంట స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి, ఆలయ కార్యవర్గ సభ్యులు, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఉప మేయర్లు శ్రావణి, లయ, ఆలయ ఈవో సుధారాణి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813,
7981904385

12 వ వార్డు లో అంగనవాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో ఆరిలోవ మండలం లో బీజేపీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్ అధ్యర్యం లో 12 వ వార్డులో పలు ప్రాంతాలలో పర్యటన చేస్తూ ప్రజల అవసరాలను తెలుసుకుంటూ స్థానికం గా ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిశీలించగా వుత్రత సరిగా లేకపోవటం గుర్తించి వారి పై ఫిర్యాదు చేసిందుకు

మున్సిపాలిటీ జోనల్ కమిషనర్ మరియు ఆరిలోవ సీజ సోమశేఖర్ కు ఫిర్యాదు చేసారు , పోలీసు మరియు మున్సిపల్ సిబ్బంది తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం గా నడిపిస్తున్న అంగన్వాడీ కేంద్రాలు గర్భిణులకు పిల్లలకు , బాలింతలకు వారికీ బాసాతె గా ఉండాలి, కానీ స్థానిక ప్రభుత్వం అలసత్వ ధోరణి తో అంగవాడి లు సరిగా నడవటం లేదు . మా దృష్టి కి వచ్చే ప్రతి వాటిని అధికారులు దృష్టి కి తెచ్చే ప్రజలకు ప్రతి పథకం అందేలా కృషి చేస్తాము అన్నారు. పథకం అమలు లో లోపాలు ఉంటె తేవే వరకు ప్రజల తో బీజేపీ పార్టీ పోరాటం చేస్తుంది అని అన్నారు. ఈ పర్యటన లో వఢ్డి నాగరాజు

బిజెపి జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్, తిప్పన బోయిన కోదేశ్వరరావు ఆరిలోవ మండల బీజేపీ ఉపాధ్యక్షులు, కొండపల్లి సతీష్ బాబు ఆరిలోవ మండల మాజీ ప్రధాన కార్యదర్శి, బెహరా సంతోష్ కుమార్ జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు, వార్డు బీజేపీ నాయకులూ ఆరేటి వేణు, సప్పా త్రినాథ్, తులసి ధన,మీనా,సమీరా,స్పందన, కిషోర్ యాదవ్ తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జెమ్స్ నూతన బాడీ ఎన్నిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ మినిస్టీరియల్ సర్వీసెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ టుజెమ్స్ - నూతన బాడీ ఎన్నిక శనివారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగింది. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిగే ఎన్నికకు మినిస్టీరియల్ ఉద్యోగులందరూ సమావేశమయ్యారు. జీవీఎంసీ మినిస్టర్ స్టాఫ్ నూతన బాడీ ఎన్నుకునేందుకు ఎలక్షన్ అధికారులుగా ఆడిటర్ సూర్యారావు, జీవీఎంసీ రిటైర్డ్ అధికారి కె ఆర్ కె రెడ్డి వ్యవహరించగా వారి సమక్షంలో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు ఎ. అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు, ఉపాధ్యక్షులు ఎం. రవి, రాజేష్ ట్రెజరీ వి. సన్యాసిరావు (సన్ని), ఆర్గనైజింగ్ సెక్రటరీ వి శ్రీనివాసరావు, జాయింట్‌సెక్రటరీలు గా వై. శివ కుమార్, కె. శివ, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలియ జేశారు. కాగా జెమ్స్ గౌరవ అధ్యక్షులుగా వామనరావును ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన జెమ్స్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ రామేష్, సైదిరాజు, రెవెన్యూ అధికారి బాబురావు, పర్యవేక్షకులు మూర్తి, అప్పారావు, రమణ, నర్సింగరావు, ఈటి శ్రీను, ఆర్ వి రమణ, టి ఎస్ ఎన్ రాజు, మినిస్టీరియల్ ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో సదస్సు విజయవంతం చేయండి

(బాపూజీ కళామందిర్ లో నేడే ఫ్యాప్టో సదస్సు)

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): ఆదివారం శ్రీకాకుళం పట్టణంలోని బాపూజీ కళామందిర్ లో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య అధ్వర్యంలో జరగనున్న సదస్సు విజయవంతం చేయాలని ఫ్యాప్టో చైర్మన్ ముజ్జి మదన్మోహన్, సెక్రటరీ జనరల్ కొమ్ము అప్పలరాజు ఒక ప్రకటనలో కోరారు.

ఈ సమావేశం లో రాష్ట్ర ఫ్యాప్టో చైర్మన్ ఎన్ వెంకటేశ్వర్లు మరియు సెక్రటరీ జనరల్ సిహెచ్ మంజుల పాల్గొంటున్నారని, ఈ సదస్సులో ఉపాధ్యాయులు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వక్తలు వివరిస్తారని, ఉపాధ్యాయులను భవిష్యత్తు ఫ్యాప్టో ఉద్యమ కార్యాచరణ పట్ల సమాయత్తం చేస్తారని తెలియజేశారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అన్ని మండలాల నుంచి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని వారు ప్రకటనలో కోరారు.

మెగా బ్రాహ్మణ వివాహ వేదిక

తెలుగు బ్రాహ్మణ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమం

విశాఖ సమాచారమ్ దినపత్రిక కార్యాలయం

9-3-16, పితాపురం కోలనీ, (కృష్ణా కాలేజ్ జంక్షన్, మెయిన్‌రోడ్డు) విశాఖపట్నం-530003

తేది: 06-8-2023, (ఆదివారం)

సమయం: మధ్యాహ్నం గం. 2.00 ల నుండి సాయంత్రం గం. 5.00 వరకు.

శ్రీకాకుళం నుండి విజయవాడ వరకు, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగుళూరు, పూణే వంటి ప్రముఖ నగరాలలో పనిచేస్తున్న సుమారు 500 మంది వధూవరుల వివరములతో...

రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు

జనహిత మ్యాట్రిమోనీ

9393949345, 8074541283

Sugar Free Fitearly | సడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, నీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశ్రితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813, Sudhakar : 7981904385.